16 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 167 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రిమ్స్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల గందరగోళానికి తెర

- ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృషితో 54 మంది ఉద్యోగుల రెన్యువల్
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 15:**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగుల కొనసాగింపు గందరగోళానికి తెర పడింది. గత 7 నెలలుగా తమను రెన్యువల్ చేయాలంటూ 54 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పడుతున్నారు. గతంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు సైతం తమ సమస్యలు విన్నవించారు. అయితే ఎమ్మెల్యే పలుమార్లు రాష్ట్ర మంత్రితో పాటు డిఎంఈ కి ఉద్యోగుల సమస్యలు విన్నవించారు. దీంతో ఎట్టకేలకు 54 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి కొనసాగించేలా తాజాగా ప్రభుత్వం జీవో ను విడుదల చేసింది. దీంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని కలిసి పులబోకె అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.



## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

### తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి



**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు, ● అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది, ● సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ



**నర్మదా, నవంబర్15( వెలుతురు):**

వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది



ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన

### తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

## సమ్మక్క సారక్క జాతర

- ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్మాణాలు చేపట్టాలి
- కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి
- సచివాలయంలో భక్తుల క్యూలైన్ల బ్రాస్ గ్రిల్స్ నమూన పరిశీలన



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**

సమ్మక్క - సారక్క మేడారం జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఉద్ఘాటించారు. యావత్ ప్రపంచం ఈ జాతర కోసం ఎదురు చూస్తుందని పేర్కొన్నారు. ఈ జాతర వేదిక... ప్రపంచం నలుమూలలూ చాటిచెప్పే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మేడారం విలసిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమ్మక్క- సారలమ్మ పోరాట గాథ, చరిత్ర విశ్వవ్యాప్తమవుతున్నదని చెప్పారు. సమ్మక్క సారక్క మేడారం జాతరలో అమ్మవారి గద్దెల చుట్టూ భక్తులు క్యూలైన్లలో సాఫీగా వెళ్ళేందుకు తయారు అవుతున్న బ్రాస్ గ్రిల్స్ నమూనాను తెలంగాణ సెక్రటేరియట్‌లో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పరిశీలించారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

### బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

### హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు

### మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు


### 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్

### 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**

2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ & డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం(కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్







### నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు

## ఉగ్రకుట్ర కాదు

### అనుకోకుండా జరిగిన ప్రమాదమే

### జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

### ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ




## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

### మరింత పారదర్శకంగా పని చేయాలి

### ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్

### ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

### 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

## 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

- ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు
- ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది
- సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది
- సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్
- ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు

**పాట్నా, నవంబర్15( వెలుతురు):**

బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు



## 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

### విశాఖ సదస్సు అంచనాలకు మించి రాబడులు

### 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం

### సిఎం చంద్రబాబు సమక్షంలోనే ఒప్పందాలు

### విజయవంతంగా ముగిసిన సీఐఐ సదస్సు

**అమరావతి, నవంబర్15( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023–24లో రూ.15,900 కోట్లు కాగా 2024–25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆదిభట్లలో రూ.425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా%–%సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ.800 కోట్లతో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ 'యూఏవీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్', రూ.500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా వస్తాయన్నారు. ఈ తరహాలోనే పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హీరో ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్ బీ డీన్ ప్రొఫెసర్ పి.మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరెంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి– అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక సమ్మక్క సారక్క జాతర

ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ నిర్వాహకులతో స్వయంగా సంభాషించారు. గిరిపుత్రుల ఆరాధ్య దేవతల ఆశీస్సులు తీసుకునేందుకు... మొక్కులు చెల్లించుకునేందుకు... ఆ ప్రాంతాన్ని సందర్శించి తన్మయత్వం చెంది పునీతులయ్యేందుకు కోట్లలో భక్తులు, ప్రజలు జాతరకు వస్తారని , అందుకు తగిన విధంగా బ్రాస్ గ్రిల్స్ నాణ్యమైనవి ఏర్పాటు చేయాలని సూచన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మేడారంలో పెద్ద ఎత్తున శాశ్వత పనులు చేపడుతున్నామని చెప్పారు. ఆలయ నిర్మాణ సంబంధిత నిర్వాహకులు మంత్రి సురేఖకి గ్రిల్స్ చూపించేందుకు బ్రాస్ గ్రిల్స్ ను స్వయంగా సచివాలయానికి తీసుకొచ్చామని అక్కడే ఎదరైన మీడియా ప్రతినిధులకు చెప్పారు. వాటి ఉపయోగాన్ని మంత్రితోపాటు అక్కడున్న వారందరికీ వివరించారు. దాదాపు రెండు వందల ఏండ్ల పాటు మన్నికగా ఉండే ఉద్దేశంతో ఈ గ్రిల్స్ ను పటిష్టంగా తయారు చేయించినట్టు చెప్పారు. వీటిని సమ్మక్క సారక్క, జంపన్న గద్దెల చుట్టూ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ గ్రిల్స్ ను గద్దెల వద్దనున్న గ్రైనెట్స్ కి సుమారు ఆరు మీటర్ల లోతు దింపి నిలబెడతారని నివేదించారు. అయితే, ఏర్పాట్ల విషయంలో ఏ విధంగానూ రాజీ పడొద్దని మంత్రి సురేఖ చెప్పారు. మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం వెళుతుందని, ఈ నేపథ్యంలో మేడారం జాతరలో భక్తుల రద్దీ నిర్వహణను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జాతరకు మూడు నెలల ముందు నుంచే ఓ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు పోతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారిని అభినందించారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

**శ్రీనగర్,నవంబర్15( వెలుతురు):**

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్–ఎ–మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది.

ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్మూకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్?ఏ టెస్ట్?లో ఉమర్? ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

**హైదరాబాద్, నవంబర్15( వెలుతురు):**

ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (BRS) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ం

హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

*రంగాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:*

విద్యుత్ రంగం – రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు – 2,66,722 మందికి ఉద్యోగాలు

పరిశ్రమలు – రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు – 5,19,083 మందికి ఉద్యోగాలు

మౌలిక వసతులు – రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు – 3,06,649 మందికి ఉద్యోగాలు

ఐటీఈ అండ్ సీ – రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు – 2,96,315 మందికి ఉద్యోగాలు

ఏపీ సీఆర్డీఏ – రూ. 48,711 కోట్ల పెట్టుబడులు – 41,625 మందికి ఉద్యోగాలు

టూరిజం – రూ. 21,036 కోట్ల పెట్టుబడులు – 1,05,804 మందికి ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్ – రూ. 13,008 కోట్ల పెట్టుబడులు – 47,390 మందికి ఉద్యోగాలు

పట్టణాభివృద్ధి – రూ. 4,944 కోట్ల పెట్టుబడులు – 12,150 మందికి ఉద్యోగాలు

టెక్స్ టైల్స్ – రూ. 4,490 కోట్ల పెట్టుబడులు – 8,450 మందికి ఉద్యోగాలు

వైద్యారోగం – 4,208 కోట్ల పెట్టుబడులు – 24000 మందికి ఉద్యోగాలు

విద్యా రంగం – రూ. 4,359 కోట్ల పెట్టుబడులు – 3,000 మందికి ఉద్యోగాలు

ఇతర శాఖలు – రూ. 50,000 కోట్ల పెట్టుబడులు

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

**న్యూఢిల్లీ, నవంబర్15( వెలుతురు):**




ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి ఆశీర్వాదాలు పొందడం నాకు ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్న

**- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
నా పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్స్ , బిల్డింగ్స్ మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి ఆశీర్వాదాలు పొందడం నాకు ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్నాను. రాజకీయ పరంగా మా లాంటి యువతకు ప్రతి అడుగులోనూ ప్రోత్సాహం అందిస్తూ, నిజాయితీతో ప్రజాసేవ చేయాలనే స్ఫూర్తిని నింపిన నాయకుడు. వారి మార్గదర్శకత, ఆశీర్వాదాలు నా ప్రజాసేవ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తాయని హృదయపూర్వకంగా నమ్ముతున్నాను.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

**- కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు**

**- రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ**

**- రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!**



**హైదరాబాద్, నవంబర్15(వెలుతురు):**
రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు - విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

## 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.”లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు” అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు.”ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. ‘24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం’ అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు” అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.ఇదిలా ఉండగా, బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, జేడీయూ 85, ఎల్జేపీ (రామ్ విలాస్?) 19, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు దక్కించుకున్నాయి. మహాగఠ్?బంధన్? దారుణంగా నిరాశపరిచింది. ఆర్జేడీ 25, కాంగ్రెస్ 6, సీపీఐ(ఎంఎల్)2, సీపీఐ(ఎం) 1 స్థానాలను గెలుపొందాయి.

## అడువుల విశిష్టత తెలిపే అరణ్యకము బుక్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

**- ప్రకృతి పరిరక్షణకి అందరు పాటుపడాలని మంత్రి సురేఖ పిలుపు**

**- ఆవిష్కరణలో పాల్గొన్న ఫారెస్టు ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
ప్రకృతి పరిరక్షణకి అందరు పాటుపడాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో అడువుల విశిష్టతను తెలిపే అరణ్యకము పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి సురేఖ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఫారెస్టు డిపార్టుమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, అటవీ శాఖ ఉన్నతాధికారులు అడిషనల్ పీసీసీఎఫ్ సునీత భగవత్, సోషల్ ఫారెస్టు బాధ్యులు రామలింగం, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ బీమానాయక్ తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... రాష్ట్రంలో అడవులు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ... మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా ఏదైనా చేయాలని, పుస్తకం రాసి తన చుట్టూ వాళ్ళకు అవగాహన కల్పించాలని కృష్ణరావు చూశారన్నారు. చెట్ల పెంపకంతోనే భూ తాపాన్ని తగ్గించవచ్చనే ఉద్దేశంతో ఈ పుస్తకం రాశారని అన్నారు. పచ్చని అడవులు ఉంటేనే పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కలకాలం పచ్చగా, ఆనందంగా జీవిస్తారని చెప్పారు.

అందుకు కృషి చేసిన కృష్ణరావును మంత్రి సురేఖ అభినందించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత చేకూరి కృష్ణారావు కెనడా నుంచి ఆన్‌లైన్ ద్వారా ఈ పుస్తకావిష్కరణలోపాల్గొన్నారు. అయితే, ఈ పుస్తక రచనలో పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ కూడా పాలుపంచుకున్నారని రచయిత చెప్పారు. పుస్తకం ప్రింట్ అయ్యేవరకు ఆమె తనకు చాలా విధాల సహాయం అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను కూడా ఫారెస్టు డిపార్టుమెంటులో ఉమ్మడి రాష్ట్రంలో అపాయింట్ అయ్యి, చాలా ఏండ్లు సేవలు అందించినట్టు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కెనడా ప్రభుత్వంలో సేవలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ పుస్తకం ద్వారా వాతావరణ సవాళ్ళు - హరిత మార్గాలు ప్రధానంగా చర్చించినట్టు వివరించారు. భవిష్యత్‌లో భూమి ఎంత వేడిగా ఉంటుందో తెలుసా? క్లైమేట్ జస్టిస్, సహజ వనరుల కొరతకు కారణం, జీవ వైవిధ్య సంరక్షణ, ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, సాంకేతిక ఇటీవలి పోకడలు, సామాజిక మాధ్యమాలలో ప్రకృతి కథలు తదితర అంశాలపై తాను ఈ పుస్తకంలో పూర్తి వివరాలు ఇచ్చినట్టు వెల్లడించారు. కాగా, రచయిత కృష్ణారావు, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ ప్రయత్నాలను మంత్రి సురేఖ ప్రత్యేకంగా అభినందించారు.

## ఫారెస్టుల్లో ఫైర్స్ తగ్గించేందుకు స్థానికులకు శిక్షణ ఇవ్వండి

**- అటవీ పరిరక్షణకు ఏ చర్యకైనా వెనకడుగు వేయొద్దు**

**- ఫారెస్టు ఉన్నతాధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**

**- తెలంగాణ సెక్రటేరియట్ లో హరిత నిధి రివ్యూ సమావేశం**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫారెస్టుల్లో ఫైర్స్ తగ్గించేందుకు స్థానికులకు శిక్షణ ఇవ్వాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. అటవీ పరిరక్షణకు ఏ చర్యకైనా వెనకడుగు వేయొద్దని ఫారెస్టు ఉన్నతాధికారులకు మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు. దాంతోపాటు, ఎకో టూరిజం డెవలప్ చేసి ఫారెనర్స్ ని కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని చెప్పారు. ఇందుకు సంబంధించిన విషయంలో అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా సంయుక్తంగా ఒక మీటింగు పెట్టేందుకు ఏర్పాట్లు ఆదేశించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. శనివారం తెలంగాణ సచివాలయంలోని మంత్రి పేషిలో ‘తెలంగాణ హరిత నిధి’ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ , పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) డాక్టర్ సువర్ణ, సునీత భగవత్, సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, ప్రియాంక వర్గీస్, అన్ని జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చ చేశారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్ల పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై కూడా చర్చ చేశారు. దాంతోపాటు, అడవుల్లో ఫైర్స్ కంట్రోల్ చేయడం అనివార్యమని మంత్రి అభిప్రాయపడ్డారు. దాని ద్వారా అటవీ సంపద, జంతువుల పరిరక్షణ చేపట్టినట్టు అవుతుందన్నారు. 2025-26 బడ్జెట్ మీద మంత్రి శాంక్షన్లపై సుదీర్ఘంగా చర్చ జరిపారు. ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా... వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే... ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. హరిత నిధి కింద నర్సరీల పెంపకం (గంధపు చెక్క, వెదురు, టేకు, శాంటాలమ్ ఆల్బమ్) మౌలిక సదుపాయాల అభివృద్ధితో 26 అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి, నిర్వహణ చేస్తున్నట్టు అధికారులు మంత్రికి వివరించారు. నాలుగు ఎకో టూరిజం ప్రదేశాల అభివృద్ధి, కాకతీయ జూలాజికల్‌లో అభివృద్ధి, నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. పార్క్, హనుమకొండ 24 గ్రీనరీ ప్రాజెక్టుల అభివృద్ధి (అవెన్యూ ప్లాంటేషన్లు) సిబ్బందికి సామర్థ్య నిర్మాణ శిక్షణలు ఇచ్చినట్టు తెలిపారు. విద్యార్థులకు వనదర్శిని కార్యక్రమాలు మొదలైనవి చేపట్టామన్నారు. నాగార్జున సాగర్‌లో వన్యప్రాణుల నిర్వహణ చేపడుతున్నామన్నారు.

నారాయణపేటలో బ్లాక్‌బక్ రెస్క్యూ , పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్ని రక్షణ, నియంత్రణ నిర్వహణ చేపడుతున్నారు. వరంగల్ నుండి మేడారం రహదారి వరకు (సమ్మక్క సారక్క కారిడార్) అవెన్యూ మరియు ఇతర తోటల పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతంలోని మాస్ ట్రీ ఫాల్ వద్ద పునరుజ్జీవన కార్యకలాపాల చేపట్టడం జరుగుతుందని వివరించారు.

## ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై..

**- జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ బలం లేదు**

**- నవీన్ యాదవ్ హవానే ఎక్కువ నడిచింది**

**- గెలిచింది రేవంత్ కాదు.. నవీన్ యాదవ్**

**- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు**





**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

**- 11కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి**


**- కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి**



**న్యూఢిల్లీ, నవంబర్15 ( వెలుతురు):**
దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించిన రైతులకే 21వ విడత నిధులు వారి ఖాతాల్లో జమ అవుతాయి.

### పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

**- లొంగిపోయిన కీలక నేత ఆజాద్**

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**
మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# సంపాదకీయం.. రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ



ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

**- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం**

**- మొత్తం 9మంది మృత్యువాత**



**శ్రీనగర్,నవంబర్15( వెలుతురు):**
జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## నౌగాం పేలుడు దురదృష్టకరం

**- ఫోరెన్సిక్ నిపుణలకు కేసు అప్పగింత**

**- జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్**




**శ్రీనగర్,నవంబర్15( వెలుతురు):**
జమ్ము కాశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది దుర్మరణం చెందగా.. 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగింది. ఈ ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ మీడియాతో మాట్లాడుతూ... ' నౌగాం పోలీస్ స్టేషన్ లో పేలుడు సంభవించింది. ఇదొక దురదృష్ట ఘటన. దీనిపై ఎలాంటి ఊహాగానాలు చేయవద్దు. నౌగాం పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియాలో పేలుడు పదార్థాలు ఉంచాము. ప్రొసీజర్ ప్రకారం ఫోరెన్సిక్ నిపుణులకు అప్పగించాము. గత రెండు రోజుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల ప్రొసీజర్ కొనసాగుతోంది. మా పోలీస్ సిబ్బంది శాంపిల్ ప్రాసెసింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11.20 గంటలకు యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనపై ఎలాంటి ఊహగణాలు వద్దు. ఇది ఒక దురదృష్టకర సంఘటన మాత్రమే. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు ఎఫ్ఎస్ఎల్ నిపుణులు కూడా ఉన్నారు. 27 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాము. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము' అని డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడించారు.

## 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ



**సీమాంచల్,నవంబర్14( వెలుతురు):**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ–తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ–తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు.బిహార్ ఎన్నికల ఫలితాలు అనేవి పట్టపగలు జరిగిన దోపిడీ లాంటివని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. కొందరు దొంగలు దాక్కొని దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఎన్నికల సంఘం కలిసి పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనానికి పాల్పడి బిహార్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారు" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.

## అతి తక్కువ మెజారిటీతో గెలిచిన పలువురు

**- బిహార్ ఎన్నికల్లో కీల పరిణామం**




**సీమాంచల్,నవంబర్14( వెలుతురు):**
ఎన్నికల్లో గెలిచి.. అధికారాన్ని చేపట్టాలి అంటే చాలా కష్టపడాలి. కొన్నిసార్లు సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ మనవైపే ఉన్నా.. విజయం మాత్రం ప్రత్యర్థి వశమైన సంఘటనలు ఎన్నో ఉంటాయి. ఒకసారి విజయం సాధిస్తే.. 5 ఏళ్ల పాటు ఆ కుర్చీలో కూర్చునే అవకాశం ఉంటుంది. అయితే ప్రతీ ఎన్నికలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలై విజయానికి దూరమైన వారు చాలా మందే ఉంటారు. ఇక వారిపై గెలిచిన వారు మాత్రం ఊపిరి పీల్చుకుంటారు. స్వల్ప ఓట్లతో గెలిచినవారు అది తమ లక్ అనుకుంటే.. ఓడిన వారు మాత్రం.. తమ తలరాత అనుకుంటూ ముందుకు సాగుతారు. అయితే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి సంఘటనలే పలు నియోజకవర్గాల్లో కనిపించాయి. ఈ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కొన్ని చోట్ల.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి.. తుది ఓటు లెక్క పూర్తయ్యే వరకు కొన్ని నియోజకవర్గాల్లో నువ్వా–నేనా అనే రేంజ్‌లో అభ్యర్థులకు ఓట్లు రావడం గమనార్హం. చివరికి స్వల్ప తేడాతోనే గెలిచిన వారు చాలా మంది ఉన్నారు. సందేశ్ నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి దీపు సింగ్‌పై జేడీయూ అభ్యర్థి రాధా చరణ్ సా.. కేవలం 27 ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. విజేతకు 80,598 ఓట్లు రాగా.. ఓడిపోయిన అభ్యర్థి 80,571 ఓట్లు సాధించారు. ఇక రామ్‌గఢ్ సీటులో బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై బీఎస్పీ అభ్యర్థి సతీష్ కుమార్ సింగ్ యాదవ్.. కేవలం 30 ఓట్లతో విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. అయితే బిహార్ ఎన్నికల్లో బీఎస్పీకి ఏకైక విజయాన్ని అందించిన సీటు ఇదే కావడం గమనార్హం. ఇక అగియాన్ స్థానంలో సీపీఐఎంఎల్ అభ్యర్థి శివ్ ప్రకాష్ రంజన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ పాశ్వాన్ 95 ఓట్లతో గెలిచారు. ఢాకా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్‌పై.. ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ 178 ఓట్లతో విజయం సాధించారు. ఇక ఫోర్బ్స్‌గంజ్ సీటులో.. బీజేపీ అభ్యర్థి విద్యా సాగర్ కేశరిపై కాంగ్రెస్ నేత మనోజ్ బిశ్వాస్ 221 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.బిహార్‌లో ఏకపక్షంగా ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయిలో 200కు పైగా స్థానాలు గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మొత్తం 243 స్థానాల్లో 203 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించగా.. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలకే పరిమితమై దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. ఇక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. మరోవైపు.. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం).. సీమాంచల్ ప్రాంతంలో కొంతవరకు తమ ఉనికిని చాటుకుని 5 సీట్లతో.. ప్రాంతీయంగా ఓట్లను చీల్చగలిగింది.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

**- సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి**

**- బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ**

**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):**
హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి.

దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



**మంచాల వెలుతురు నవంబర్ 15:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామం లోని అక్షయ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కూతురి నిశ్చితార్థ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు చెరుకు నరసింహ గౌడ్ మార లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ జోగు జగన్ వంగల బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

- నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్ వెలుతురు నవంబర్ 15:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ పరిధిలో నూత నంగా నెలకొల్పిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు హాస్పటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో బలహీన వర్గాలకు చెందిన నవీన్ యాదవ్ కు అవకాశం కల్పించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. బిసి సంఘాల సమావేశంలో లింగం గౌడ్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఏడు మంత్రి పదవులు రావాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం మూడు మాత్రమే భర్తీ చేశారని గ్రేటర్ హైదరాబాద్ నుంచి యువకుడు విద్యావంతుడు బడుగు బలహీన వర్గాలకు చెందిన నవీన్ యాదవ్ కు అవకాశం కల్పిస్తే బీసీ కోటా తో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చినట్లు అవుతుంది అన్నారు. నవీన్ యాదవ్ కు మంత్రిగా అవకాశం ఇవ్వడం వల్ల బిసి కుల సంఘాలతో పాటు యువత కూడా హర్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ బీసీ యువజన సంఘం నాయకులు గూడూరు భాస్కర్ పానుగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## దళిత విద్యార్థిపై దయలేని ఓయూ విసి

- కక్షపూరితంగా కళాశాల నుండి రెస్టిగేషన్ పేరుతో తొలగించడం సరికాదు :
- ఈ విషయంపై విద్యార్థి జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నాం :
- బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ హెచ్చరిక

**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 15 :**



మిట్టపల్లి హర్ష అనే విద్యార్థి నిజాం కళాశాలలో విద్యార్థుల కోర్సుల ఫీజులను అశాస్త్రీయంగా పెంచడం ద్వారా, విద్యార్థులకు మెస్ బిల్లు లను విచ్చల విడిగా పెంచుతున్న కారణంగా ఈ విద్యార్థి ప్రతి సమ స్యలపై చురుకుగా పాల్గొనడం వలన నిజాం కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థి హర్ష పట్ల కక్షపూరితంగా కళాశాల నుండి రెస్టిగేషన్ పేరుతో తొలగించడం జరిగిం ది. దీనిపై విద్యార్థి హర్ష స్పందించి హైకోర్టుకు వెళ్లడంతో అక్కడ విద్యా ర్థి హర్షకు అనుకూలంగా హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అయిన ఓయూ ఉన్నత అధికారులు విసి కుమార్, రిజిస్టర్ నరేష్ రెడ్డి, ఓఎస్డి జితేందర్ నాయక్, స్టూడెంట్ డీన్ రాజేందర్ నాయక్, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, హర్ష అనే విద్యార్థిని మానసికంగా వేధిం చడంతో నిన్న రాత్రి ఓఎస్డి జితేందర్ నాయక్ ఛాంబర్ లో స్పృహ తప్పి పడి పోవడంతో ఓయూ ఆర్టీసీ హా స్పిటల్ లో అడ్మిట్ చేయడం జరి గింది. అక్కడ నుండి విద్యార్థి హర్ష డిప్రెషన్ లోకి వెళ్లడంతో ఈరోజు ఉదయం హైదరాబాద్ జిల్లా హాస్పి టల్ కింగ్ కోటిలో అడ్మిట్ చేశారు. ఈ సమస్యను తెలుసుకున్న బిసి విద్యార్థి జేఏసీ చాలా తీవ్రంగా ఖం డించి, హాస్పిటల్ లో ఉన్న విద్యార్థి హర్షను పరామర్శించడం జరిగింది. దీనిపై బిసి విద్యార్థి జేఏసీ స్పంది స్తూ విద్యార్థి హర్షకు ఏమైనా అయి తే ఓయూ ఉన్నత అధికారులే బా ధ్యత వహించాలని బిసి విద్యార్థి జేఏసీ ఓయూ ఉన్నత అధికారు లను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు గణేష్ గౌడ్, అరవింద్, శివ యాదవ్, శ్రవణ్,లక్ష్మణ్, తది తరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో మెగా వాటర్ షెడ్ వారి ఆధ్వర్యంలో
# రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది
- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



**మంచాల వెలుతురు నవంబర్15:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మెగా వాటర్ షెడ్ వారి ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన కల్టివేటర్ పడాలు స్పెయర్ కట్టర్స్ వివిధ వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేసిన మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి పనికి వచ్చే ఏ పని ముట్టైనా మెగా వాటర్ షెడ్ శాఖ ద్వారా మంజూరు చేస్తుంది అన్నారు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా రుణమాఫీ రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్దకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతుని రారాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు ఈ సందర్భంగా మెగా వాటర్ షెడ్ శాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ రైతులు ఏ పరికరం కావాలన్నా 25 శాతం బ్యాంకులో డిడి కట్టాలి ప్రభుత్వం75శాతం సబ్సిడీ ఇస్తుంది అన్నారు ప్రతి కుటుంబానికి 45 వేల రూపాయల వరకు సబ్సిడీ లిమిట్ ఉంటుంది అన్నారు రైతులకు ఎలాంటి పని ముట్లు కావాలన్నా రైతువేదికలో దరఖాస్తులు చేసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష వాటర్ షెడ్ కమిటీ సభ్యులు గుడ్డి మల్ల చంద్రయ్య ముదిరాజ్ ఎండి సలాం ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ కావలి రమేష్ ముదిరాజ్ మెగావత్ లక్ష్మణ్ నాయక్ వస్పరి కుమార్ ఎండి అష్రఫ్ ఎండి జాఫర్ ప్ర జాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆకారపు కృష్ణ ప్రజాగళం దామెర భూపాల్ అశోక్ గుప్తా రైతులు చిందం బుచ్చయ్య నూకం బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు

- చాచా నెహ్రూ చెకుముకి అవార్డుల ప్రదానోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను అభినందించిన కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి తదితరులు





**హైదరాబాద్ వెలుతురు, కల్చరల్ నవంబర్ 15 :**
నేటి బాలలే రాబోయే కాలంలో దేశ సం స్కృతీ సంప్రదాయాలను కాపాడే బావి భారత పౌరులు కావాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అ న్నారు. వి.కె.ఎ స్.శరణ్య వెల్ఫేర్ సొసైటి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం " చాచా నెహ్రూ చెకుముకి అవార్డు ప్రదానో త్సవం శనివారం ఉదయం చిక్కడపల్లి లోని త్యాగరాయగానసభ కళాదీక్షితులు కళావేదికలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం వే ణుగోపాలచారి మాట్లాడుతూ చిన్నా రులు చదువుతో పాటు కళలు నేర్చుకో వాలన్నారు. నెహ్రూకు చిన్నపిల్లలంటే ఇష్టమని ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుని పలువురి చిన్నారులను అవార్డుతో సత్కరించడం విశేషమన్నారు. సేవారత్న డాక్టర్ మున గా రామమోహనరావు మాట్లాడుతూ నెహ్రూ దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి నడిపా రు. ప్రత్యేకంగా అలీనో ద్యమ నిర్మాతగా ప్రపంచ ఖ్యాతి పొందా రని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీ తలు పాయల్ శర్మ, సిద్ధిగొండ ఆర్తి, నీతు కు మారి చౌదరి, వైభవ్ శర్మ, కలాల్ వచనశ్రీ, ఎన్.దాశేశ్వర్, ఎమ్.మునేష్, టి.అశ్రీత్ లను ఘనం గా చాచా నెహ్రూ అవార్డుతో సత్కరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే అంశంపై జరిగిన కవి సమ్మేళనంలో కవులు ఉత్సాహంగా పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి.కె.ఎ స్.శరణ్య వెల్ఫేర్ సొసైటి సభ్యులు మహ్మ ద్, కవయిత్రి డాక్టర్ రాధ కుసుమ, పినాకి ని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, సభ్యులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**తుర్కయంజాల్ వెలుతురు నవంబర్ 15:**



తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాగర్ హైవే రాగన్నగూడ చౌరస్తాలో ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి నిర్వాహకులు తిరుమల్ రెడ్డి మల్లారెడ్డి నాయకులు మధుసూదన్ రెడ్డి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



*తుర్కయంజాల్ మున్సిపాలిటీ రంగన్నగూడ చౌరస్తాలో ఏవిఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి డాక్టర్ల సంఘం నాయకుడు ఉక్కుల అశోక్*

# మలబార్ గోల్డ్ - డైమండ్స్‌లో 'ఎరా ప్రీసియా షో' ప్రారంభం



**ఉప్పల్, నవంబర్ 15(వెలుతురు):**
విశ్వసనీయమైన ఆభరణాల సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్ – డైమండ్స్, అన్‌కట్ వజ్రాలు (డైమండ్స్) మరియు విలువైన రత్నాలతో (ప్రీషియస్ జెమ్ స్టోన్స్) రూపొందించిన ఆభరణాల ప్రత్యేక ప్రదర్శన 'ఎరా ప్రీసియా షో' ను ఏర్పాటు చేసింది. ఎ.ఎస్.రావు నగర్‌లోని మలబార్ గోల్డ్ – డైమండ్స్ షోరూమ్‌లో నవంబర్ 15 నుండి 24 వరకు ఈ అసాధారణ ప్రదర్శన కొనసాగుతుంది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో, కళాత్మక నైపుణ్యంతో రూపొందించిన ఎంతో అందమైన నగలు అందుబాటులో ఉంటాయి. నగల ప్రియులకు అరుదైన అవకాశం 'ఎరా ప్రీసియా షో' అనేది ఆభరణాల ప్రేమికులకు చక్కని ఆభరణాలతో పాటు, ఆధునిక ట్రెండ్‌లకు అనుగుణంగా రూపొందించిన నగల కోసం అన్వేషించడానికి ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది. ఈ ప్రదర్శనలో సాటిలేని విలువైన రత్నాలు, అన్‌కట్ వజ్రాలు మరియు పోల్కీ పొదిగిన నగల వరకు అద్భుతమైన సేకరణను ఆవిష్కరిస్తున్నారు. ముఖ్యమైన సందర్భాలు మరియు వేడుకలకు సరిపోయేలా ఉన్న సాంప్రదాయ, అధునాతన ఆభరణాల విస్తృత శ్రేణి నుండి కస్టమర్లు తమకు నచ్చిన వాటిని ఎంచుకోవచ్చు. 'మలబార్ ప్రామిసెస్' ద్వారా పూర్తి పారదర్శకత కస్టమర్ల సంతృప్తికి కట్టుబడి ఉన్న మలబార్ గోల్డ్ , డైమండ్స్, తమ "మలబార్ ప్రామిసెస్" ద్వారా ప్రఖ్యాతి గాంచింది: ఖర్చుల వివరాలతో కూడిన పారదర్శకమైన ధరల పట్టిక అందుబాటులో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మలబార్ షోరూమ్‌లలో కొనుగోలు చేసిన ఆభరణాలకు జీవితకాలం ఉచిత నిర్వహణ సేవలు లభిస్తాయి. పాత బంగారం మరియు వజ్రాలను మార్చుకునే సమయంలో 100% మార్పిడి విలువను సంస్థ అందిస్తుంది. అమ్మే అన్ని ఆభరణాలు 100శాతం HUID ధృవీకరణతో లభిస్తాయి, పూర్తి ప్రామాణికత పాటిస్తారు. ప్రతి వజ్రం 28-పాయింట్ల నాణ్యతా పరీక్షలకు లోనవుతుంది.దప్రతి ఆభరణం కొనుగోలు పై ఒక సంవత్సరం ఉచిత భీమాతో పాటు, వారంటీ పొడిగింపు ఎంపికలు కూడా ఉన్నాయి. బాధ్యతాయుతమైన మరియు అధీకృత మార్గాల నుండి మాత్రమే బంగారం సేకరించబడుతుందని సంస్థ హామీ ఇస్తుంది. ప్రముఖుల సందడి ఈ ప్రత్యేక కార్యక్రమానికి పర్సీ (ఇన్ఫ్లుయెన్సర్) అనుష, మంగా, నైనా, ఇందిర, హర్షిత ప్రియ, పూజ, రాణి, దర్శిని వంటి ప్రముఖులు హాజరై సందడి చేశారు. మనోజ్ మైఖేల్ (స్టోర్ హెడ్), భాస్కర్, గిన్స్, కృష్ణవేణి, సల్మాన్ (మేనేజర్లు) ఈ షో పర్యవేక్షణ చేశారు.

# చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 15:**



బాలల దినోత్సవం సందర్భంగా విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయంగా, జాతీయంగా అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుబంధ సంస్థ అయిన చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ మేరకు నాయిస్ మేకర్స్ ఈవెంట్స్ సంస్థ సహకారంతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేతలు డా. పావని, డా. సరయు దేవభక్తుని చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కిన విద్యార్థిని విద్యార్థులు డెహ్రాడూన్‌లోని ఆసియన్ ఓపెన్ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ ట్రోఫీ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మిష్కా అగర్వాల్ కు "ది గ్లైడింగ్ గ్లోరీ అవార్డు" ను, సిబిఎస్ఈ క్లస్టర్ గోల్డ్ మెడలిస్ట్‌గా అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ విజయానికి మరియు జాతీయ టాప్ 5 అథ్లెట్లలో స్థానం సంపాదించినందుకు బర్ధవల్ శివ శంకర్ కు "ది స్ప్రింటింగ్ స్టార్ అవార్డు" ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి డిజైన్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్)లో మొదటి స్థానాన్ని పొందిన అదితి సోమ కు "ది విజనరీ డిజైనర్ అవార్డు" ను, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో భరతనాట్యంలో నైపుణ్యం ప్రదర్శించిన కీర్తన రెడ్డి మడమడకల కు "కల్చరల్ హార్మనీ అవార్డు" ను, అంతర్జాతీయ పాఠ్యాంశాల యొక్క పదవ తరగతి బోర్డు పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో ఏ స్టార్ సాధించినందుకు ఆరుషి ముదిగొండ కు "ది అకడమిక్ ఎక్సలెన్స్ " అవార్డు ను మరియు సర్టిఫికెట్ లను హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ, వేణుగోపాల్ విజేతలను అభినందించి మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థుల యొక్క ఆనందకరమైన సారాన్ని క్రీడా, సంగీతం, సృజనాత్మకత ను పెంపొందిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న సృజన శక్తి, పరిశోధనలు రేపటి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్ రంగాలలో రాణించడాన్ని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ ఐఎస్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, రెసిడెన్సియల్ హెడ్ రాజేందర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, అడ్మిన్ హెడ్ వినోద రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం.

**- లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు. అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్లో ప్లే స్టేషన్ ప్రారంభించిన నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాల ప్లే స్టేషన్ ప్రారంభించిన నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం . విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు జమీల్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, అక్రమ్, రామన్నపేట మాజీ సర్పంచ్ శిరీష శిరీషపృధ్విరాజ్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్. నాగరాజు పాఠశాల సిబ్బంది మరియు తదితరుల పాల్గొన్నారు.

## 10 మంది మెడికల్ ఆఫీసర్ పోస్టుల నియామకం





**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 15:**
నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్కీం ద్వారా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పదిమంది మెడికల్ ఆఫీసర్ పోస్టులకు తేదీ 13 వ తారీకున జరిగిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి తెలిపారు. వారందరికీ ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారికి సేవాభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక వహించి పేదలకు సరైన వైద్యం అందించాలని ఆమె వారికి తెలియజేశారు. అదేవిధంగా మీరు రెగ్యులర్ గా వర్క్ చేసుకుంటూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**- విజేత హైస్కూల్‌లో ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు**



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 15 :**
నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంగా విద్యార్థులే ఉపాధ్యాయుల స్థానంలో బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణ చేపట్టడం విశేషం. జిల్లా విద్యాధికారిగా ద్రాక్షాయని, డిప్యూటీ విద్యాధికారిగా



ఖంసానాజ్, మండల విద్యాధికారిగా వైష్ణవి, ప్రిన్సిపాల్‌గా జస్వంత్, వైస్ ప్రిన్సిపాల్‌గా విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నాయకత్వ వైఖరి, బాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే మా లక్ష్యంమని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టడం వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో సందడిగా మారింది.

## నాణ్యమైన వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలి

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 15:**
మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నకిరేకల్ వేముల వీరేశం తెలిపారు. శనివారం నాడు అక్కెనపల్లి నాగేష్ ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్, దయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె అరుణాదేవి, ఎండి, డీజీవో డాక్టర్.కే వేణుగోపాల్ హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు.20 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ కె. అరుణా దేవి తో



మెరుగైన వైద్య సేవలు నిర్వాహకులు అక్కెనపల్లి నాగేష్ వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కనపెల్లి నాగేష్ తెలిపారు. గర్భిణి మరియు స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డా..కే.అరుణాదేవి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు వైద్య సేవలు అందిస్తుందని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అన్ని రకాల రక్త మూత్ర,షుగర్, లిఫిడ్ ప్రొఫైల్,లివర్ ఫంక్షన్, థైరాయిడ్,ఎలక్ట్రోలైట్స్,డెంగ్యూ తదితర రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.వీరి వెంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బంద దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రంజోల్ ప్రభుత్వ పాఠశాలలో మహీంద్రా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలలదినోత్సవం

**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రంజోల్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలలదినోత్సవాన్ని మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయడంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పిల్లల కేరింతలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.



బాలలలో ప్రతిభను వెలికితీయడానికి, వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని మహీంద్రా సంస్థ అధికారులు పేర్కొన్నారు. పిల్లలకు ఆటలు - పాటలు మానసిక, శారీరక వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్వీట్లు, స్నాక్స్, బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మహీంద్రా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహీంద్రా ప్లాంట్ అధికారులు, ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.




## బతుకమ్మ కుంటను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
అంబర్పేట్ బతుకమ్మ కుంట చెరువు లేక్ వ్యూను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం తరువాత ఈ లేక్ వ్యూ ప్రాంతాన్ని సందర్శించి వాకర్స్ తో కలిసి మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ కు మౌలిక సౌకర్యాలతో పాటు చెరువు దుర్వాసన రాకుండా మరియు వాకర్స్ కు మట్టి రోడ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు సిపిఎం నాయకులు మహేందర్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోలుపు నూరి కృష్ణ గౌడ్, మహమ్మద్ జాంగిర్, పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో నూతన శ్రీ బాలాజీ సీతారాం మిఠాయి షాపును ప్రారంభించిన GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





**హయత్ నగర్ వెలుతురు నవంబర్ 15:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ సీతారాం మిఠాయి బందర్ షాప్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి %+ఎవీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరియు వారితోపాటు హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డు ప్రాంతంలో ఎంతో అంగరంగ వైభవంగా నూతన షాప్ ను ఏర్పాటు చేసుకొని అన్ని రకములైన స్వీట్లును, చాట్,స్నాక్స్ మరియు అన్ని రకములతో కూడిన ఆహార పదార్థాలను ఏర్పాటు చేసిన షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యవంతమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాన్యం అనిల్,పవన్ మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్ వెలుతురు నవంబర్ 15:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్న గూడ పరిధిలో నూతనంగా నెలకొల్పిన %ూాఋా% మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, హాస్పటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విజయదుర్గా పల్లె రుచులు అమోఘం

**- జాజుల లింగంగౌడ్**





**మన్సూరబాద్ వెలుతురు నవంబర్ 15:**
కొమ్ము జనార్ధన్ ప్రారంభించిన విజయ దుర్గ పల్లె రుచులు దిన దినాభివృది చెందాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం రోజున మన్సూరబాద్ లో నూతనంగా ప్రారంభించిన పల్లె రుచులు హెూటల్ ను సందర్శించారు. ఈ కులకచర్ల శ్రీనివాస్ ఈడిగ శ్రీనివాస్ పానుగంటి విజయ్ గూడూరు భాస్కర్ రవీందర్ ఉన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి నివాళి

**కూకట్ పల్లి, నవంబర్ 15 వెలుతురు:**
రోడ్డు ట్రాఫిక్ ప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన, ప్రభావితమైన వారిని గుర్తుంచుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి నవంబర్ మూడవ ఆదివారం నాడు, వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టింస్, జరుపుకుంటాము. ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్, సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టింస్ 2025, కార్యక్రమాన్ని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్ గీతాంజలి మోడల్ హై స్కూల్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్, విద్యార్థులచే వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణ వద్ద క్యాండిల్ వెలిగించి, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతుండడం బాధాకరమని, రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని, అలాగే ఈ మధ్యకాలంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి, ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్, సంస్థ సీఈవో సముద్రాల కిరణ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల కిరణ్, మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి సంవత్సరము 1.35 మిలియన్ల మనుషులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని అలాగే సగటున ప్రతిరోజు 3700 మంది ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో భారత దేశము టాప్ టెన్ లో ఉండటం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ప్రతి గంటకు 53 ప్రమాదాలు నాలుగు నిమిషాలకు ఒక మనిషి రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని, ప్రతిరోజు 377 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం







ఆందోళనకర పరిణామంగా అభిప్రాయపడ్డారు. రవాణా పరిశోధన, గాయం నివారణ పరిశోధన కేంద్రంబీ ఐ ఐ టి ఢిల్లీబీ మోర్త్‌బీ నిర్వహించిన భారత గణాంకాల ప్రకారం 2023లో 5 లక్షలకు పైగా ప్రమాదాలు జరిగాయి 1,50,000 మంది మరణించారు, దాదాపు సగం మంది భారతీయ రహదారులపై ప్రజలు గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు చనిపోయినా, బలంగా గాయపడిన, సమయం ముందు వారి జీవితాలు ముగుస్తాయి. ఈ సంఘటన ప్రపంచానికి కలిగే నష్టం కేవలం వ్యక్తులే కాదుగా, వారి భవిష్యత్తు కూడా పోతుంది - వారి ఆలోచనలు, సంఘానికి వారు అందించబోయే భవిష్యత్తు ప్రభావం కూడా కోల్పోతాం అని అన్నారు. 2020 సంవత్సరం కరోనా విపత్తి సమయంలో కూడా దాదాపు 3,54,796 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు అందులో 1,33,201 మంది మృతి చెందారు. 3,54,201 ఇంత మంది శతఘ్రులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి రవిబాబు మాట్లాడుతూ రహదారి భద్రతలో శాశ్వత మార్పును నడిపించే ఇంజన్ విద్యార్థులు, యువత మనస్సులు జ్ఞానంతో సాధికారత పొందినప్పుడు, వారు తమ ఇళ్లు, పాఠశాలలు, పరిసరాల్లో సురక్షితమైన వీధులకు అంబాసిడర్‌లు అవుతారు. చిన్నపాటి పొరపాటుతో యావత్ కుటుంబము చెల్లా చెదురైపోతుందని, నిదానమే ప్రధానమని ఆయన అన్నారు. కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్, నివాసితుడు, అనిల్ మాట్లాడుతూ "విషాదానికి వ్యతిరేకంగా అవగాహన అనేది మొదటి కవచం. స్థిరమైన సీట్ బెల్ట్, హెల్మెట్ వాడకం, హుందాగా డ్రైవింగ్ చేయడం, వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా, మనల్ని మనం మాత్రమే కాకుండా రహదారిని పంచుకునే ప్రతి వ్యక్తిని రక్షించుకుంటామని దాని ద్వారా మన రహదారులను, వీధులను అందరికీ సురక్షితంగా మార్చగలుగుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, మస్తాన్, నాలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై , పత్తి రైతులు కు పత్తి అమ్ముకొనుటలో అవగాహన సదస్సు

**మునుగోడు వెలుతురు నవంబర్ 15:**
శనివారం రోజున కొంపెల్లి గ్రామం నందు రైతువేదికలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై మరియు పత్తి రైతులు కు పత్తి అమ్ముకొనుటలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పతంజలి మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని పత్తి వరి పంటల కంటే అధిక లాభాలు పొందవచ్చునని తెలుపడం జరిగింది. మార్కెట్ సమస్య కూడా లేదు ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుంది కాబట్టి ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికే వేసిన రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలిపారు. అదేవిధంగా కొంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ఎప్పుడూ సాంప్రదాయం బద్ధంగా వేసే పంటలనే కాకుండా పంట మార్పిడి చేస్తూ నీటి వసతి కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన అధిక లాభాలను పొందవచ్చని భారత దేశ జనాభా కనుగొనంగా పామాయిల్ ఉత్పత్తి లేనందువలన విదేశాల నుండి పామాయిల్ ని దిగుమతి చేసుకోవడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అనుగుణంగా రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ ఫామ్ ని సాగు చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా పత్తి రైతులు ప్రస్తుతం పత్తిని అమ్ముకోవడానికి కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని మాత్రమే పంట నమ్ముకోవాలని డెమో ద్వారా చూపెట్టడం జరిగింది అదేవిధంగా ఇప్పటివరకు ఎకరాకు కేవలం ఏడు క్వింటాలను మాత్రమే సీసీఐ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది కానీ ఇప్పుడు కొంపెల్లి క్లస్టర్ నందు





అధిక దిగుబడులు సాధించిన రైతులు అసౌకర్యం కలవకుండా ఏడు నుంచి 12 క్వింటాళ్ల వరకు పంట ధ్రువీకరణను ఆన్లైన్ ద్వారా సర్టిఫై చేయడం వల్ల రైతులు పండించిన పూర్తి పంటను అమ్ముకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది అదేవిధంగా కౌలు రైతులు తమ యొక్క వివరాలను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తాము పండించిన పంటను తమ ఖాతాలోనే డబ్బులు జమ అయ్యేలా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ సాంప్రదాయ పంటలనే కాకుండా పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని రైతులందరూ పాటించాలని కోరడం జరిగింది శివాలయం గుడి చైర్మన్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి మిల్లు యాజమాన్యంతో మాట్లాడి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాక్స్ మానిటరింగ్ ఆఫీసర్ టి రేణుక, సీఈఓ పాలకూరి సుఖేందర్ గౌడ్, అశోక్ రెడ్డి, డైరెక్టర్ ఎం యాదయ్య, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి పామ్ ఆయిల్ ఫీల్డ్ అసిస్టెంట్ పి స్వామి రైతులు మక్కెన అప్పారావు, దాం యాదయ్య, వీరమల్ల భాస్కర్ ,వెంకట్ రాములు జాల వెంకటేశం, యాదగిరి రెడ్డి ఆళ్ల రాజు కోటేశ్వరరావు మల్లారెడ్డి తో పాటు కొంపెల్లి కోతులారం ఇప్పర్తి గ్రామ రైతులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



# నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి

### వేలాది మంది గీత కార్మికులు తరలిరావాలని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పిలుపు

**హన్మకొండ జిల్లా వెలుతురు నవంబర్ 15:**
కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని రమణ పిలుపునిచ్చారు. శనివారం రోజున హన్మకొండ జిల్లా రాంపూర్ గ్రామంలో జిల్లా 2 వ మహాసభ జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించాం.సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నాము. మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు.






తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. సూర్యాపేటలో జరిగే రాష్ట్ర సభకు జిల్లా నుండి పదివేల మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ తాళ్ళపల్లి రామస్వామి గౌడ్, సామాజిక వేత్త చిలివేరు సమ్మి గౌడ్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్,రవి, జనగాని సాయి కుమార్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## హస్తినాపురంలో నూతన విరాట్ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్





**హస్తినాపురం వెలుతురు నవంబర్ 15:**
హస్తినాపురం నాగార్జున కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్ హాస్పిటల్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గార్లతో కలిసి ప్రారంభించారు. ఆస్పత్రిలోని ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ వార్డులను పరిశీలించారు. రోగులకు అందించనున్న సేవలు వివరాలను తెలుసుకున్నారు. సాధారణ చార్జీలతో మెరుగైన వైద్యం అందించి రోగుల ఆదరణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జయపాల్ రెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, నాయకులు బీమిడి రామకృష్ణా రెడ్డి, గణేష్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, కొండోజు శ్రీనివాస్, శ్రీనాథ్, కందికంటి శ్రీధర్ గౌడ్, మణి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 19 న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**- బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**





**కరీంనగర్ వెలుతురు నవంబర్ 15:**
ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలం లోని పర్లపల్లి గ్రామం లో శనివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా త్వరలో జరగబోయే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుండి బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో బీజేపి రాష్ట్ర నాయకత్వం తో పాటుగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ సమ్మిళితం కానున్నారని తెలిపారు.రెండేళ్లుగా అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనపై ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల పరంగా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ఎండగట్టుతామని అన్నారు.సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థానిక ఎంపీ ఆధ్వర్యంలో పరిధిలో జరగబోయే పాదయాత్ర లో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రతీ గ్రామం లో అలాగే మండల స్థాయిలో గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,బూర్గు శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు గట్టు రాజు,బుడిగె మహేష్,పిట్టల మహేష్,జాడి రాజు,సుద్దాల సతీష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి,మూడపల్లి కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమగా వర్ధిల్లుతూ ....
# పలువురికి ఉపాధి కల్పిస్తూ...

- పరోక్షంగా పరిశ్రమగా పలువురికి ఉపాధి కల్పిస్తున్న యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం
- నిరుద్యోగులు, వికలాంగులు , వితంతువులు, నిరుపేదలకు కల్పతరువుగా మారిన వర్తక సంఘం
- అనేక దశాబ్దాలుగా ...తరతరాలుగా చిరు వ్యాపారులుగా అటు భక్తులకు సేవలు అందిస్తూ... ఇటు జీవనోపాధి పొందుతూ....
- ఆనాడు వైకుంఠ ద్వారం పరిసర ప్రాంతాలలో... కొండపైకి వెళ్లే మెట్ల దారుల్లో చిరు వ్యాపారులు గా జీవనం ప్రారంభించిన పలు కుటుంబాలు
- స్వలాభాన్ని పక్కన పెట్టి.... అటు స్వామివారి సేవలో... ఇటు భక్తుల సేవలో తరిస్తున్న కొండపైన వ్యాపారులు
- వ్యాపార దృక్పథం. లేకుండా... కేవలం సేవా మార్గంలోనే ముందుకెళ్తున్న వ్యాపారులు
- వ్యాపారులు అందర్నీ ఏకతాటిపై నడిపిస్తూ పరోక్షంగా పరిశ్రమగా అనేక మందికి ఉపాధి కల్పిస్తున్న కొండపైన వర్తక సంఘం


**పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్ట్ )**
**యాదగిరిగుట్ట , నవంబర్ 15 ( వెలుతురు )**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కొండపైన వర్తక సంఘం పరోక్షంగా పరిశ్రమగా మారుతూ అనేకమందికి ఉపాధిని కల్పిస్తోంది. ఎలాంటి పరిశ్రమలు , కుటీర పరిశ్రమలు లేని యాదగిరిగుట్ట ప్రాంతంలో పెద్ద ఎత్తున నిరుద్యోగం తాండవిస్తోంది. అత్యధిక సంఖ్యలో విద్యావంతులు ఉన్నప్పటికీ అనేకమంది యువకులు నిరుద్యోగులుగా ఎలాంటి ఉపాధి లేకుండా ఈ ప్రాంతంలో దుర్భర జీవనం కొనసాగిస్తున్నారు. కాగా ఈ ప్రాంతంలో నేటికీ నిరుద్యోగులకు , పేదలకు స్వయం ఉపాధి, జీవనోపాధి కల్పించే పరిశ్రమలు కుటీర పరిశ్రమలు ఏవి లేకపోవడం దురదృష్టకరం. కాగా గత కొన్ని దశాబ్దాలుగా యాదగిరిగుట్ట కొండపైన పేదలు, నిరుపేదలు చిరు వ్యాపారులుగా తమ జీవనాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు . రాను రాను ఆ వ్యాపారులంతా ఏకతాటిపైకి వచ్చి యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన వర్తక సంఘంగా ఏర్పడి ఒక పరిశ్రమగా మారారు. కొండపైన వర్తక సంఘం ద్వారా దుకాణాల ద్వారా అనేక మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కల్పిస్తున్నారు. యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం ఆధ్వర్యంలో సుమారు 114 దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా 100కు పైగా , పరోక్షంగా మరో వందకు పైగా కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్నారు.

కొండపైకి వచ్చే భక్తులకు కొబ్బరికాయలు, తులసిమాల, పసుపు, కుంకుమ , అగర్బత్తి సుగంధ ద్రవ్యాలు, కిరాణం, జనరల్ స్టోర్ సామాను బొమ్మలు టీ టిఫిన్స్ స్నాక్స్ వాటర్ బాటిల్స్ బిస్కెట్స్ ఇలా అనేక రకాల వస్తువులను భక్తులకు అందించే దుకాణాలుగా, హోటల్స్ గా ఏర్పాటు చేసుకొని వ్యాపారులు భక్తులకు సేవ చేస్తున్నారు. కాగా ఈ దుకాణాలలో యజమానులతో పాటుగా ఒక్కో దుకాణం, హోటల్లో అనేకమంది పనివాళ్ళుగా , సహాయకులుగా పనిచేస్తూ పరోక్షంగా ఉపాధిని పొందుతున్నారు . ఇలా దుకాణాల యజమానులు అందులో పని చేస్తూ పరోక్షంగా ఉపాధి పొందుతున్న వారిని అందర్నీ కలుపుకుంటే సుమారు 200 కుటుంబాలకు పైగా ఉపాధిని పొందుతున్నారు.

యాదగిరిగుట్ట దేవస్థానం పునర్నిర్మాణం కాకముందు కొండపైన ఈ దుకాణాలన్నీ పెద్ద ఎత్తున ఉండేవి. కొండపైన కళ్యాణకట్ట ,శ్రీ చక్ర కాంప్లెక్స్, ఘాట్ రోడ్డు , వైకుంఠ ద్వారం, కొండపైకి వెళ్లే మెట్ల మార్గం, సంగీత భవన్ పుష్కరిణి , ప్రసాదాల కౌంటర్, రిసెప్షన్ కార్యాలయం , అతిథి గృహాల సముదాయం, కొండపైన హాస్పిటల్, స్వామివారి కళ్యాణ మండపం, శివాలయం, స్వామివారి పాదాల ప్రాంతం నుండి మెట్ల మార్గం తదితర అనేక ప్రాంతాలలో ఈ దుకాణాలను ఏర్పాటు చేసి వ్యాపారులు , అందులో పని చేసేవారు ఉపాధి పొందేవారు .

కాగా యాదగిరిగుట్ట ఆలయాన్ని పెద్ద ఎత్తున పునర్ నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టిన తర్వాత కొండపైన కొంతకాలం పాటు పునర్నిర్మాణ పనులు పెద్ద ఎత్తున జరిగాయి. ఈ సమయంలో దుకాణాలను పూర్తిగా తొలగించారు. పునర్నిర్మానం తర్వాత వాటిని కొండ క్రింద కేటాయిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. యాదగిరిగుట్ట పునర్నిర్మానం తర్వాత తిరిగి ఆలయ పునరుద్ఘాటన జరిగిన తర్వాత కొండపైన కొంతకాలం వరకు షాపులు కేటాయించలేదు. కొండ కింద పుష్కరిణి కళ్యాణ





కట్ట వద్ద కొన్ని షాపులు కేటాయించినప్పటికీ అక్కడ స్థానికులు, భక్తులు ఉండడానికి సరైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో వచ్చిన భక్తులు వచ్చినట్లే తిరిగి కొన్ని గంటల సమయంలో నే యాదగిరిగుట్ట నుండి వారి వారి స్వస్థలాలకు వెళ్ళిపోతుంటారు. దీంతో ఆ ప్రాంతాలలో భక్తులు లేక యాత్రికులు లేక వ్యాపారం సరిగా జరగక వ్యాపారులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు జీవనపాదిని పొందలేకపోతున్నారు. దీంతో అక్కడ నిర్మించిన అనేక షాపులు నేటికీ వృధాగా ఉన్నాయి. కొన్ని దుకాణాలు మాత్రమే అరకొరగా నడుస్తున్నాయి. అయితే కొంతకాలం తర్వాత యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం వారు దేవస్థానం ఉన్నతాధికారులను, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను ప్రత్యేకంగా అభ్యర్థించి, కొండపైన కొన్ని షాపులు కేటాయించాల్సిందిగా కోరారు. దీంతో అంచలంచలుగా సుమారు 10 షాపుల వరకు కేటాయించారు.

అప్పటినుండి నేటి వరకు కేవలం ఆ 10 దుకాణాలను మాత్రమే 114 దుకాణాల యజమానులు రొటేషన్ పద్ధతిలో ఒకరి తరువాత ఒకరు విడతలవారీగా నడుపుకుంటూ జీవనోపాధిని పొందుతున్నారు. ప్రస్తుతం కొండపైన 10 దుకాణాలే ఉన్నప్పటికీ 114 దుకాణాల అద్దెను దేవస్థానానికి చెల్లిస్తున్నారు. కొండపైన గత కొంతకాలంగా తాత్కాలికంగా మొబైల్ దుకాణాలు, స్టాల్స్ వర్తక సంఘానికి కేటాయించారు . వీటి ద్వారా మాత్రమే 114 దుకాణాల యజమానులు, అందులో పనిచేసే పనివారు వ్యాపారం చేస్తూ జీవనోపాధిని పొందేందుకు అనేక రకాలుగా తంటాలు పడుతున్నారు.
ఈ దుకాణాల ద్వారా అనేకమంది వితంతువులు, వికలాంగులు పేద మధ్యతరగతి నిరుపేదలు ఉపాధిని పొందుతున్నారు. ఏ దిక్కు లేక దేవుడే దిక్కు.... అంటూ ఇక్కడ స్వామివారిని నమ్ముకుని దుకాణాల ద్వారా జీవనోపాధి పొందుతూ అనేకమంది పేదలు బతుకు బండిని లాగిస్తున్నారు. తిరుమల తిరుపతి , శ్రీశైలం తదితర దేవస్థానాలలో చిరు వ్యాపారుల కోసం షాపులు కేటాయించిన సందర్భాలు ఉన్నాయి. దేవస్థానాలలో దుకాణాలు చిరు వ్యాపార సముదాయాలు బారులు తీరి ఉంటేనే తిరునాళ్ల జాతర కళ ఉట్టిపడుతుంది .

దేవాలయాలకు వచ్చే భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వివిధ రకాల వస్తువులు కొనుక్కోవడానికి ఇష్టపడుతుంటారు. అదేవిధంగా టి , టిఫిన్స్ స్నాక్స్, వాటర్ బాటిల్స్ తదితర తినుబండారాలు కొనుక్కొని సేద తీరుతుంటారు. ఇలా ఈ వస్తువులు తినబండారాలు అందుబాటులో ఉండాలంటే కొండపైన పెద్ద ఎత్తున దుకాణాలు కేటాయిస్తే ప్రతినిత్యం జాతర కళ ఉట్టిపడుతుంది. దీంతోపాటు దుకాణాలు నిర్వహించుకునే వ్యాపారులకు అందులో పని చేసే వారికి జీవనోపాధి కలుగుతుంది.

యాదగిరిగుట్టలో దుకాణాలు నిర్వహించే వ్యాపారులు కేవలం స్వలాభం కోసం వ్యాపార దృక్పథంతోనే పని చేయకుండా అటు స్వామి వారి సేవలో, ఇటు భక్తుల సేవలో తరిస్తూ ముందుకు సాగుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా, తరతరాలుగా వ్యాపారులు ఆధ్యాత్మిక దృక్పథంతో, భక్తి భావంతో స్వామివారి సేవలో నిమగ్నమై పని చేస్తూ తమకు తాముగా స్వయం ఉపాధిని, జీవనోపాధిని పొందుతున్నారు.

గతంలో కొన్ని దశాబ్దాల క్రితం అప్పట్లో కొండపైన వ్యాపారులకు ఎలాంటి సరైన ఆదాయం లేనప్పటికీ, కనీస వసతి సౌకర్యాలు లేనప్పటికీ చిన్న చిన్న వ్యాపారాలతో వైకుంఠ ద్వారం, స్వామివారి పాదాలు , కొండపైన తదితర ప్రాంతాల్లో చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని తమకు తాము ఉపాధి పొందుతూ, భక్తులకు అనేక రకాలుగా స్వచ్ఛందంగా సేవలు అందించేవారు ఇక్కడి కొండపైన వ్యాపారులు. ఆనాటి నుండి వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నేటికీ కూడా కొండపైన వ్యాపారులు, వర్తక సంఘం వారు నేటికీ అదే సేవాభావంతో స్వామివారి సేవలో భక్తుల సేవలో తరిస్తున్నారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలలో స్వామివారికి పూల అలంకరణ చేయడం, ఇతర అనేక విధాలుగా స్వామివారి సేవల కోసం తమ సొంత డబ్బును ఖర్చు చేస్తూ దేవస్థానంలో కొండపైన వర్తక సంఘం దాతలుగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు . కొండపైన స్వామివారి సేవలో భాగంగా భక్తులకు అవసరమైన వివిధ రకాల సామాగ్రిని ఏర్పాటు చేయించడంలోనూ కొండపైన వర్తక సంఘం దాతలుగా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

పలు సందర్భాలలో భక్తులకు కూడా సేవా దృక్పథంతో విశేషంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట ఆలయంలో విశేష రోజులు , పండుగలు, ప్రత్యేక రోజులలో స్వామివారికి జరిగే వివిధ రకాల ప్రత్యేక పూజల సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తుల సౌకర్యం కోసం వారికి అనేక రకాల సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.

గతంలో కొన్ని దశాబ్దాల క్రితం ఈ చిరు వ్యాపారులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కేవలం స్వామివారి సేవలో, భక్తుల సేవలో గడుపుతూ చిరు వ్యాపారాలను కొనసాగించేవారు. నేడు ఆ వ్యాపారులు ఒక వర్తక సంఘంగా ఏర్పడి యాదగిరిగుట్ట కొండపైన దేవస్థానం వర్తక సంఘం గా అనేక మందికి స్వయం ఉపాధిని , జీవనోపాధిని కల్పించడం విశేషంగా చెప్పుకోవచ్చు. యాదగిరిగుట్ట ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు లేక నిరుద్యోగంతో సతమతమవుతున్న యువతకు, పేదలు, నిరుపేదలు మధ్యతరగతి వారికి , వికలాంగులు వితంతువులు , మాకు దేవుడే దిక్కు అనుకునే అనేక మంది సాదాసీదా కుటుంబాలకు యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం ఒక ఆశాజ్యోతి గా, ఒక కల్పతరువుగా ఉపాధిని కల్పిస్తూ అనేకమంది కుటుంబాలలో వెలుగులు నింపుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## రాష్ట్రంలో మత్స్య సంపద కృషి

- **ఈ సంవత్సరం 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ**
- **హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువులో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లల విడుదల**
- **చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డు ల ఏర్పాటు**
- **హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ, చేపల మార్కెట్, స్టోరేజ్ సెంటర్, పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తాం..**
- **హుస్నాబాద్ టూరిజం గా అభివృద్ధి చేసి మత్స్య సంపద ద్వారా ఆర్థిక వృద్ధి సాధించేలా చర్యలు చేపల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**





**హుస్నాబాద్ వెలుతురు నవంబర్ 15:**
హుస్నాబాద్ లో మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ లు వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు.ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారు.ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగింది. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారికి కుటుంబానికి భరోసా కల్పిస్తుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని నిర్మించి అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మోడర్న్ చేపల మార్కెట్ ను పూర్తి చేయాలని ,వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని,గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించి హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. గురుకులాల్లో మటన్ ,చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలు గురుకులాల్లో మెనూ లో చేపలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 3 లక్షల చేప పిల్లలు వేయగా ఇంకో 60 వేల చేప పిల్లలు , రొయ్యలు వేయాలని కోరారు. హుస్నాబాద్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎప్పుడూ నియోజకవర్గం గురించి ఆలోచించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 123 కోట్లు కేటాయించారనీ దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్ లో 84 కోట్ల చేపపిల్లలు 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో ఉన్న 26వేల నీటి వనరుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందనీ వెల్లడించారు. గతంలో చేపపిల్లల పంపిణీలో విషయంలో అవకతవకలు జరిగాయని ఈసారి ఏ చేప దాని సైజు ,అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా పారదర్శత కోసం చెరువుల వద్ద సైన్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్య సంపద పై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.చేపల ఉత్పత్తి కేంద్రాలు పెంచి గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ,అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గుర్తించిన మత్స్యకారులకు కోటి40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చామనీ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చేపల పంపిణీ లో అవినీతికి తావులేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మార్గదర్శకత్వంలో పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు



## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో AIMIM% విజయంపై జహీరాబాద్‌లో ఉత్సాహభరిత వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 15:**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో AIMIM అభ్యర్థులు సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మజ్లిస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. జహీరాబాద్ మజ్లిస్ అధ్యక్షుడు మొహమ్మద్ అత్హార్ అహ్మద్ నేతృత్వంలో మజ్లిస్ కార్యాలయం నుంచి భారీ జూలుస్ బయలుదేరి బస్‌స్టాండ్ చౌరస్తా వరకు నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. జూలుస్ అనంతరం పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చడంతో పాటు పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు మొహమ్మద్ అత్హార్ అహ్మద్, AIMIM అధినేతహైదరాబాదు ఎంపీ బెరిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ, కార్వాన్ ఎమ్మెల్యే మరియు సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ కౌసర్ మొహియుద్దీన్, అలాగే బీహార్ మజ్లిస్ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ లకు శు భాకాంక్షలు తెలిపారు. AIMIM అభ్యర్థులను గెలిపించినందుకు బీహార్ సీమాంచల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నికల్లో తమ పార్టీ తరఫున కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ మొహియుద్దీన్ ఘోరీ, టౌన్ ముతమీద్ మొహమ్మద్ రఫీ, శిర్క్ మోతమీరీన్ ఆమిర్ బిన్ అబ్దుల్లా, మొహమ్మద్ షోయబ్, శేక్ ఇల్యాస్, ఖాజిన్ మొహమ్మద్ తస్ఫూర్, వార్డు అధ్యక్షులు సయ్యద్ మొహ్సిన్, అబ్దుల్ రహీమ్, షఫీ, ముజీబ్, సద్దాం, అయ్యూబ్, శేకాపూర్ అధ్యక్షుడు మాజిద్ పటేల్, దిగ్వాల్ అధ్యక్షుడు మొహమ్మద్ వాజిద్, కృష్ణాపూర్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనుసు పాల్గొన్నారు. అదే విధంగా పార్టీ నాయకులు మొహమ్మద్ షఫీ, మొహమ్మద్ షరీఫ్, మొహమ్మద్ అలీం, జావేద్, ఇమ్రాన్, ఖదీర్, అస్లం, ఆబిద్, ఆమిర్, హుస్సేన్, అబ్బాస్, ఇంకా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ం


## సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా రేపు నారాయణఖేడ్ కు బస్సుయాత్ర రాక



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 15 :**
సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు ఉత్సవ సంబరాలు సందర్భంగా ఈనెల 16 న నారాయణఖేడ్ కు బస్సుయాత్ర వస్తుంది అని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 నా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను నిర్వహించి సిపిఐ పార్టీ ఇంటింటా గొంతును తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఇదే సందర్భంగా రేపు నారాయణఖేడ్ లో బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుంది అని ప్రతి ఒక్కరూ సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవాలని పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాత నిర్వహించుకోవడం జరుగుతుంది ఇంటికి ఒక మనిషి ఊరుకో బండి అనే పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు అందులో భాగంగానే మెదక్ నుండి నారాయణఖేడ్ కు విచ్చేస్తున్న బస్సు యాత్రకి పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు బస్సు యాత్రకి స్వాగతం పలికి అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అర్షించేదగిన విషయం అన్నారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి అశోక్ సతీష్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ లలితా పరమేశ్వరీ దేవి ఆలయంలో లక్ష దీపోత్సవం






**వెలుతురు వెంకటాపూర్ (పిటి), తూప్రాన్, నవంబర్ 15:**
తూప్రాన్ పురపాలిక పరిధిలోని వెంకటాపురంలో ఉన్న శ్రీ లలితా పరమేశ్వరీ దేవి ఆలయంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం రోజు లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. ఉదయం 7.00 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు అన్నప్రసాద వితరణ జరగనుంది. సాయంత్రం 5.30 గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి మహాపూజ, చండీయాగం, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అనంతరం సాయం సంధ్యా వేళలో లక్ష దీపోత్సవం, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని రవీంద్ర శర్మ పిలుపునిచ్చారు.

# సీఐటీయూ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**- సిఐటియు రాష్ట్ర మహాసభల సందర్బంగా విరాళాల సేకరణకు ప్రజల విశేష మద్దతు...**






**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 15:**
కార్మిక వర్గ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు మెదక్ పట్టణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిన్న, ఈరోజు నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమాలను పరిశీలించిన మహిపాల్ మాట్లాడుతూప్రజల నుండి, కార్మికుల నుండి వస్తున్న స్పందన ఎంతో ఉత్సాహకరంగా ఉందని అన్నారు. సిఐటియు చేపట్టిన పోరాటాలు, కార్మిక సమస్యలపై తీసుకుంటున్న అజెండా పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిన కారణంగానే విరాళాలు భారీగా అందుతున్నాయని పేర్కొన్నారు. కార్మికులు, శ్రమజీవులు, చిన్న దుకాణదారులు, సాధారణ ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్న విధానాన్ని శ్లాఘించిన ఆయనుకార్మికులు ఎదుర్కొంటున్న వేతనాలు, భద్రత, ఉద్యోగ భరోసా, శ్రామిక చట్టాల అమలులో ఉన్న లోపాలను ముఖ్యాంశాలుగా తీసుకుని సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మెదక్ పట్టణంలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో గత కార్యక్రమాల సమీక్షతో పాటు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు ఖరారు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు రాష్ట్రవ్యాప్తంగా కార్మిక ఉద్యమానికి దిశానిర్దేశం చేయనున్నాయని వివరించారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విరాళాల సేకరణకు ప్రజలు, కార్మికులు భారీగా తోడ్పాటు అందించి మహాసభలను జయప్రదం చేయాలని మహిపాల్ పిలుపునిచ్చారు. విరాళాల సేకరణ భవిష్యత్తు కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, బాలరాజ్, శివరామరావు, నారాయణ, కిరణ్, శ్రీకాంత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో భారీ అవకతవకలు

**- నిజమైన నిరుపేదలకు న్యాయం జరగలేదు**

**- అక్రమార్కులకు, సంపన్నులకు లబ్ధి...**

**- జాగో తెలంగాణ ఆగ్రహం**


తమ విధేయురాలు
శివమ్మ
గొల్ల శివమ్మ భర్త గొల్ల మల్లన్న
ఫోన్ నెంబర్ 8464897669
నివాసం శాంతినగర్
జహీరాబాద్
సంగారెడ్డి జిల్లా
Office of the Tahsildar
Zaheerabad mandal
Sangareddy Dist.





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాల్సిన బడుగు వర్గాలు నేటి పరిస్థితుల్లో గగన పుష్పాల్లా మారాయని, పేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు సంపన్నులు, అక్రమార్కులు, స్థానికులు కాని వ్యక్తులు పొందటం విచారకరమని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన 972 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం తాసిల్దార్ కార్యాలయం పత్రికా ప్రకటన ఆధారంగా ఇల్లు లేని నిరుపేదలు దాదాపు 8,000 దరఖాస్తులు సమర్పించారు. వాటిని పరిశీలించి అధికారుల విచారణ ప్రకారం 2,400 మంది అర్హులుగా గుర్తించగా, తుదిదశ డ్రాలో 972 మందికి మాత్రమే ఇండ్ల పట్టాలు జారీ చేశారు. అయితే ఈ ఎంపిక ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు, సూటి పోట్లు, వివక్ష, అవివేకపు విచారణ చోటుచేసుకున్నట్లు రాములు నేత ఆరోపించారు.

అర్హులైన నిరుపేదలకు న్యాయం జరగలేదు – అర్హులు కానివారికి ఇండ్లు:
రాష్ట్రానికి లేదా జహీరాబాద్ పట్టణానికి సంబంధం లేని అనేక మంది, వేరే నియోజకవర్గాల వారు, వేరే జిల్లాల వారు,ఢభూములు, స్థిరాస్తులు కలిగిన వారు కూడా అర్హులుగా గుర్తించబడ్డారని ఆయన తెలిపారు. అలాగే ఈ మొత్తం ప్రక్రియలో దరఖాస్తు కూడా చేయని వ్యక్తులు జాబితాలో చేరడం, తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల బంధువులు లబ్ధిదారులుగా ఎంపికవడం,జహీరాబాద్‌లో ఆధార్ మాత్రమే ఉండి వేరే ప్రాంతాల్లో నివసించే మహిళలు ఇండ్లు పొందడం వంటి భారీ అవకతవకలు వెలుగుచూశాయని రాములు నేత పేర్కొన్నారు.

రోడ్డుపైనే జీవిస్తున్న పేదలుమూడు సంవత్సరాలైనా ఇండ్లలోకి ప్రవేశించని అక్రమ లబ్ధిదారులు:
ఇల్లు రాలేదు కాబట్టి ఒక కుటుంబం అద్దె చెల్లించలేక రోడ్డుపైనే జీవించడం, ఆ కుటుంబంలోని పెద్ద తల్లి బస్టాండ్‌లో ఉండి మరణించడం వంటి బాధాకర సంఘటనలు జరిగాయి. ఇక ఇళ్లు పొందిన కొంతమంది సంపన్నులు, అక్రమార్కులు మూడు సంవత్సరాలైనా ఇప్పటి వరకు ఇండ్లలోకి ప్రవేశించలేదని, మరికొందరు లోలోపల అమ్మకాలు జరిపుతున్నారని రాములు నేత వివరించారు.

కొంతమంది లబ్ధిదారులు సంపన్నుల మాదిరిగా:
వాల్స్ కూల్చడం, ఫాల్స్ సీలింగ్స్ పెట్టడం, వాస్తు ప్రకారం మార్పులు చేయించడం, ఇతరుల కోసం బాత్రూంలు బంద్ చేయించడం మాదిరిగా అనైతిక చర్యలు చేపట్టారని రాములు నేత తెలిపారు.

“90 డిగ్రీ సర్వే చేస్తామని చెప్పారు%॥॰% కానీ సర్వే కూడా అవకతవకలతో నిండింది”:
దరఖాస్తుల సమయంలో అధికారులు పటిష్టమైన 90 డిగ్రీ సర్వే జరుగుతుందని ప్రకటించగా, అసలు జరిగినది పూర్తిగా సోంపుసర్వే మాత్రమేనని, వేలాది పేదలను మోసం చేసారని రాములు నేత విమర్శించారు.

జాగో తెలంగాణ తరఫున ప్రభుత్వం, జిల్లా అధికారులు, తాసిల్దార్ కార్యాలయానికి పలు డిమాండ్లు:


1. అన్ని లబ్ధిదారులపై ఆత్మపరిశీలనతో కూడిన సూక్ష్మ విచారణ చేయాలి.
2. అర్హత లేని వ్యక్తులకు కేటాయించిన ఇండ్లను తక్షణమే రద్దు చేయాలి.
3. ఇళ్లు అమ్ముకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
4. నిజంగా ఇల్లు లేని స్థానిక నిరుపేదలకు అవసరమైన ఇండ్లు అందించాలని
5. ఇంతవరకు పట్టించుకోని అభ్యంతరాలు, పేదల ఆవేదనలను తక్షణమే వినాలి.

ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర నేతలైన మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ ఫసి, మాదినం శివప్రసాద్, ప్యార్ల దశరథ్, అరవింద్, బాలు, సన్నీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో AIMIM మరోసారి తన శక్తి చాటింది

**- సీమాంచల్‌లో ఐదు సీట్లు గెలుచుకొని మజ్లిస్ దూకుడు...**

**- జహీరాబాద్ ఝరాసంగం మండల అధ్యక్షుడు షైక్ రబ్బానీ స్పందన...**



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 15:**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించినప్పటికీ, ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (AIMIM) పార్టీ తన ప్రత్యేక గుర్తింపును మరోసారి చాటుకుంది. ముస్లింలు అధికంగా నివసించే సీమాంచల్ ప్రాంతంలో AIMIM ఐదు సీట్లు గెలుచుకొని స్థానిక ప్రజాభిమానాన్ని సంపాదించగలిగింది. 2020 బీహార్ ఎన్నికల్లో గెలుచుకున్న సీట్లను ఈసారి కూడా కాపాడుకోవడం ద్వారా AIMIM తన కంచుకోటలను నిలబెట్టుకుంది. ఈ విజయంతో కాంగ్రెస్ కంటే మెరుగైన ఫలితాలు సాధించడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది. మజ్లిస్ ప్రభావం సీమాంచల్ ప్రాంతంలో తగ్గలేదని, ప్రజల మద్దతు మరింత బలపడిందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల వెలువడిన నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల AIMIM అధ్యక్షులు షైక్ రబ్బానీ స్పందిస్తూ బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. AIMIM పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన విశ్వాసం తమ పార్టీ బలాన్ని మరోసారి చాటిందని ఆయన పేర్కొన్నారు. బీహార్ ప్రజలు అభివృద్ధి, న్యాయం, సెక్యులర్ విలువలకు AIMIMను నమ్మి ఓటు వేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో AIMIM సాధించిన ఈ విజయం దేశవ్యాప్తంగా పార్టీ శక్తి విస్తరిస్తున్నదనడానికి మరొక నిదర్శనమని షైక్ రబ్బానీ అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కార్యక్రమాల కోసం AIMIM కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు.


# కవిత కొరివి దెయ్యంలా దాపురించింది.!

**- మెదక్ బీఆర్ఎస్ నేతల విమర్శలు**



**మెదక్, నవంబర్15( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయంను సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు.. గెలుస్తామని భావించిన జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపై శ్రేణులు అంతర్గతంగా దీనిపై ఎక్కడ మిస్టెక్ చేశామో.. అన్నదానిపై పోస్ట్ మార్టం ప్రారంభించారు. మరోవైపు పుండు మీద కారం అన్నట్లు కవిత ట్విట్లు, తన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ ను ముప్పుతిప్పలు పెడుతుంది. ఈ క్రమంలో మెదక్ పర్యటించిన కవిత.. హరీష్ రావు, కేటీఆర్ లపై మరోసారి సెటైర్లు వేసి సంచలన వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ పార్టీ ఓటమికి హరీష్ రావు కుట్రలు చేశారని, కేటీఆర్ సోషల్ మీడియా నుంచి బైటకు రావాలని ప్రజల్ని కలుసుకుని వారి సమస్యల్ని తెలుసుకొవాలని సూచించారు. మరోవైపు కవిత.. హరీష్ రావు, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీపై చేసి ఆరోపణల్ని మెదక్ బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మీడియా సమావేశంలో కవితను ఏకీపారేశారు. అక్రమ సంపాదనలతో లిక్కర్ దందాలు చేసి ..బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణం అయింది కవిత కాదా?.. అంటూ ఏకీపారేశారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం కవిత ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతా అంటే.. ఇక నుండి ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలను బాగు చేయాలని కవిత ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నా అని అంటున్నారని.. ప్రభుత్వ అసమర్థతలను, తప్పిదాలను ఎత్తి చూపి, గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేయాలి కానీ రిక్వెస్ట్ చేయడం ఏంటని.. దీనితోనే కవిత.. కాంగ్రెస్ తో కుమ్మక్కైయిందని స్పష్టంగా తెలుస్తొందన్నారు. అదే విధంగా.. కవిత పోరాటం ఎవరి మీద అని..ఏకీపారేశారు. అదే విధంగా.. తిన్నింటి వాసాలు లెక్క పెడుతుందని, మీకు పదవులు ఇచ్చిన కన్నతల్లి లాంటి పార్టీ మీద, కన్న తండ్రిపై విమర్శలా? అంటూ మెదక్ నేతలు కవితపై ఫైర్ అయ్యారు. ఇంత దిగజారుడుతనం అవసరమా.. అంటూ ఏకీపారేశారు.

## 19 న అందెశ్రీ స్మృతిలో సంస్మరణ సన్నాహా సభ



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
అందెశ్రీ స్మృతి లో ఐక్యంగా ఏంచేద్దామో... మాట్లాడుకుందాం రండి. అంటూ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు పోతుల రమేష్, కార్యదర్శి రావణ్ రాకేష్ పత్రిక విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రముఖ కవి అందెశ్రీ సంస్మరణార్ధం ప్రజా కవులు – ప్రజా కళాకారులు అంతా స్పందించి పాటలు పాడారు,కవితలు రాశారు ఘనమైన వీడ్కోలు పలికారని అన్నారు అయితే ఈ విషయంలో ప్రజాసాంస్కృతిక కళా సంఘాలు కలిసికట్టుగా ఏం చేద్దామో చర్చించుకుందాం. ఇందుకోసం 19-11-2025 న TPSK office SVK లో ఉ॥ 11 గం॥లకు కలుసుకుందాం రండి సంస్థల నుండి అధ్యక్ష కార్యదర్శులు లేదా కనీసం ప్రధాన బాధ్యుల్లో ఒకరైన రావాలని కోరుతూ ఆహ్వానిస్తున్నామని అన్నారు

# రెచ్చిపోయిన అమ్మాయిలు..

**- యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్ రేప్**

**- పంజాబ్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి**



**జలంధర్, నవంబర్15( వెలుతురు):**

దేశంలో అమ్మాయిల భద్రతకే కాదు.. ఇక మీదట అబ్బాయిల భద్రత కూడా పెనుసవాల్ గా మారిందని చెప్పుకొవచ్చు. మనం డైలీ అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వార్తలలో ఉంటున్నాయి. కామంధులు పసిపాపనుంచి పండు ముసలి వరకు ఏ ఒక్కర్ని వదలడంలేదు. మొత్తంగా ఇటవల ఇంటి నుంచి బైటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే వరకు కూడా పెద్ద టెన్షన్ గా మారింది. ఈ క్రమంలో ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వార్తలలో ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

**- రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు**

**హైదరాబాద్,నవంబర్15( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

# బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం..

**- పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్**

**పాట్నా, నవంబర్15( వెలుతురు):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది.ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

# జహీరాబాద్ లోని భరత్‌నగర్‌లో కార్డెన్ సెర్చ్

**- ఎయిర్ గన్ - దుప్పి కొమ్ములు స్వాధీనం**

**- పత్రాలు లేని వాహనాలపై పోలీసుల కఠిన చర్యలు...**






**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ భద్రతను బలోపేతం చేయడం, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, నేర నియంత్రణను మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశానుసారంగా జహీరాబాద్ పోలీసులు భారీ స్థాయి కమ్యూనిటీ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ నేతృత్వంలో, జహీరాబాద్ – సంగారెడ్డి సబ్‌డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది భారీ బృందంగా పాల్గొని ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల వివరాలు, అద్దెకువచ్చిన వారి వివరాలు, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసు బృందాలు సమగ్రంగా పరిశీలించాయి. తనిఖీల్లో భాగంగా ఓ వ్యక్తి ఇంటిలో ఎయిర్ గన్ మరియు దుప్పి కొమ్ములు లభ్యమవ్వడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వీటి పై పోలీసులు విచారణ ప్రారంభించారు. అలాగే కార్డెన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 32 బైకులు, 14 ఆటోలు, 2 కార్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలకు సంభందించిన ధ్రువపత్రాలను స్థానిక టౌన్ సీఐ శివ లింగం, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ లకు సమర్పంచి తమ తమ వాహనాలను తీసుకువెళ్లాలని సూచించారు.





ఎవరైన వాహనాలకు సంభందించిన పత్రాలను సమర్పంచని పక్షంలో అట్టి వాహనాలపై కేసు నమోదు చేసి కోర్టులో సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్డెన్ సోదాల్లో మరో ముఖ్య అంశంగా జహీరాబాద్ శివారులోని వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాల కోసం బయటి ప్రాంతాల నుండి వచ్చి అద్దెకు ఉండే వ్యక్తులపై కూడా పోలీసులు దృష్టి పెట్టారు. గుర్తింపు కార్డు లేకుండా ఎవరికీ వసతి ఇచ్చురాదని, ఇచ్చిన యజమానులు తప్పనిసరిగా అద్దె వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ పట్టణ భద్రత కోసం కార్డెన్ సెర్చ్‌లు నిరంతరం కొనసాగుతాయి. అనుమానాస్పద వ్యక్తులు, పత్రాలు లేని వాహనాలు, చట్టవ్యతిరేక వస్తువులు ఎవరి వద్ద ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రజలకు సైబర్ క్రైమ్, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అలాగే, మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గాని, అనుమానాస్పద వస్తువులను గమనించిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం అందించవలసిందిగా డీఎస్పీ సైదా నాయక్ సూచించారు. కార్యక్రమం లో సంగారెడ్డి, జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆట, పాటలే ఈ రెండు సామాజిక ఆయుధలె



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**

నృత్యం ద్వారానే భావాలు ప్రజలకు చేరవెయ్యాలని అన్నారు.ఈ సందర్భంగా కొవిదా అర్ట్ , కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి అనూహ్య రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు సురభారతి సంగీత కళాకేంద్రం నిర్వహించిన విద్యార్థులందరికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సభ కు భూపతి వెంకటేశ్వర్లు, పి ఎన్ మూర్తి గార్లు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం చెస్తూ... కళాబందువు డా.పి అనూహ్య రెడ్డి గారు మాట్లాడుతూ ఈ శాస్త్రీయ నృత్యాలను చూసి ఆనందించడం కోసం కాదని, సామాజిక ప్రయోజనంతొ కూడిన భావాన్ని ప్రజలకు అర్థం చేయించగలగాలి. సులభంగా అర్థం చేయించడానికి నిత్య గురువులకు నిరంతర సాధన అవసరమని అన్నారు. శాస్త్రీయ నృత్యాలు సామాన్యులకు చేరువ చేయడమే సాంస్కృతిక లక్ష్యంగా ఉండాలని అన్నారు. టి పి ఎస్ కె రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన శాస్త్రీయ నృత్యాలు భరతనాట్యం, కూచిపూడి మోహిని ఆటం కథక్ కథకళి లాంటి నృత్యాలను మన దేశానికే పరిమితం కాకుండా దేశ విదేశాలలో కూడా ప్రదర్శించాలి. విదేశాల్లో ఉన్న ఆర్ట్ ఫామ్స్ ను కూడా మనం వీక్షించాలని. ఇది ఒక నిరంతర ప్రక్రియగా ఉండాలన్నారు. ప్రతి నృత్యాన్ని నిరంతరం ఆధునికరించడం ఒక అలవాటుగా మారాలని అన్నారు.వివిధ ప్రదేశాల్లో నృత్య ప్రదర్శనలు చేస్తే ఒక ఆత్మవిశ్వాసం, పరిపక్వత ఉన్నతి పెరుగుతుందని అన్నారు. చినుకు ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు పి ఎన్ మూర్తి మాట్లాడుతూ భరతనాట్యాన్ని కూచిపూడి లాంటి నృత్యాలను అర్బన్ స్ట్రీట్ స్టైల్ లోకి కూడా తీసుకురావాలి. ప్రజాపాటలకు నృత్య నిరాజనం లాంటి ప్రదర్శనలు విరివిగా ఇవ్వాలని కోరారు.దమహనీయుల జీవిత చరిత్రలను నృత్య రూపకాలని తయారు చేయాలని, అప్పుడు మాత్రమే ప్రజలు మన కళల్ని, కళాకారులను గుర్తుంచుకుంటారని కళల్ని ప్రోత్సహిస్తారని అన్నారు. నృత్య గురువుల కళలకు అంతిమంగా జవాబుదారి ప్రజలే అని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గురువులకు ఆధునిక నైపుణ్యత అందించాలి. విలువలతో కూడిన భావాలను ప్రజలకు అందించే ప్రయత్నాలు నిరంతరం చేయాలని అన్నారు. శాస్త్రీయ సంస్కృతి వారసత్వాన్ని రక్షించుకోవడం. మన అందరి బాధ్యతగా భావించాలని అని వివరించారు. ఆట ,పాటలే ఈ రెండు సామాజిక ఆయుధాలే శాస్త్రీయ నృత్యంతో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని బాడీ బయో మెకానిక్స్ అర్థం అవుతున్నాయని అన్నారు ఈరోజు పిల్లల్లో అసమాన ప్రతిభ పాటవాలు ఉన్నాయి ఆ పిల్లలకు వేదిక లు కల్పించి ప్రతిభను వారి సృజనను వెలికి తీయడం కోసం అనేక వేదికల అవసరమని అన్నారు. ఇండియన్ క్లాసికల్ అండ్ ఫోక్ నృత్యాలకు విపరీతమైన ఆదరణ దేశవ్యాప్తంగా ఉందని వాటిని ప్రభుత్వాలు కూడా నిరంతరం ప్రోత్సహించాలని అన్నారు దేశభక్తిని పెంపొందించే పిరమిడ్స్ లాంటివి అద్భుతం గా చేసారు ఈరోజు నృత్య ప్రదర్శనలు అలరించాయి, పిల్లల నృత్యాలు , వారి ఆవభావాలు అద్భుతంగా ప్రదర్శించారు పిల్లలందరికీ సర్టిఫికెట్ మెమోంటోలు ఇచ్చి అభినందించారు నృత్య గురువులకు గురువందనం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్ శ్రీరామ్ దత్తు డా. పి.జానకి దేవి, ఆచార్య ఘంటసాల పవన్ కుమార్, ఆచార్య చినుకు కోర్ గ్రూచినుకు కోర్ గ్రూప్ జి. లావణ్య, కె.రామలక్ష్మి, డి రాధిక శ్రీనివాస్ కే.స్వర్ణలత ఏ అనుదీప్తి సి హెచ్ వీరభద్రరావు, , అరుణ శ్రీనివాస్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.






# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

**- లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'**

**- బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం**



**న్యూఢిల్లీ, నవంబర్15( వెలుతురు):**

ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్?ఫోర్స్? వన్?లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ–టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో “ఆస్క్ మీ ఎనీథింగ్” సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, “రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు,” అని చెప్పింది.



అయితే, గతంలో ప్రభాస్ – రానా లాంటి హీరోలు బాహుబలి సెట్లో, అలాగే ఎన్టీఆర్ – రామ్ చరణ్ లాంటి స్టార్స్ ఆర్ఆర్ఆర్ షూటింగ్ సమయంలో కూడా ఒక్క విషయం బయటకు వెల్లడించలేదు. కానీ ఈసారి మాత్రం, ఎస్ఎస్ఎంబీ 29 విషయంలో గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా కొన్ని రహస్య విషయాలను బయటపెడుతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ కుతూహలాన్ని రేకెత్తిస్తోంది.




# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చుని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

# ‘గ్లోబ్ ట్రోటర్’ ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం

రాజమౌళి – మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా “ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్” అంటూ స్పందించాడు.టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి–మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న SSMB29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న




ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది.ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు. 12 గంటల సుదీర్ఘ విమాన ప్రయాణం తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన సునీల్ తన ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లను జతచేసాడు.

గ్లోబల్ ఫ్యాన్ డెడికేషన్‌ను ఈ ఘటన నిరూపిస్తోంది. సునీల్ చేసిన ఈ ప్రయాణం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కుమారుడు కార్తికేయ కూడా దీనికి స్పందిస్తూ “ఒక్క తెలుగోడు మాత్రమే అర్థం చేసుకునే అసలైన ఎమోషన్ ఆకాశం కూడా హద్దు కాదు” అంటూ ట్వీట్ చేశాడు. తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఒక అభిమాని ఇలా విదేశం నుంచి స్పెషల్‌గా రావడం చాలా అరుదైన సంఘటనగా నెటిజన్లు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఓ అభిమాని ఇలా ఖండాంతరాలు దాటి రావడం మొట్టమొదటి సారని, రాజమౌళి సినిమాలకి మాత్రమే లాంటి అరుదైన సంఘటనలు జరుగుతాయని నెటిజన్లు అభిప్రాయపడు తున్నారు. మొత్తంగా గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై అంచనాలు పీక్‌కి చేరాయి. మహేశ్‌బాబు లుక్ ఎలా ఉంటుందో? టైటిల్ ఏంటో?, రాజమౌళి ఏ స్థాయి విజువల్స్ చూపించబోతున్నాడో? అన్నదానికి సమాధానాలు మరికొన్ని గంటల్లోనే బయటకు రానున్నాయి. ఈ ఈవెంట్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. టైటిల్, మహేశ్ ఫస్ట్ లుక్ రివీల్ చేసిన తర్వాత ఆ వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తామని రాజమౌళి తాజాగా ట్వీట్ చేయడం సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది.

# మాస్ ఈజ్ బ్యాక్..

మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న “అఖండ 2” నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. “శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు %–% ఇది శివుడి తాండవం!” అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను “చికిరి చికిరి” సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం %–% “సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది” అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. “మాస్ ఈజ్ బ్యాక్” అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. “ఓజీ” తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. “అఖండ 2” అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!




# బలవంతంగా సీన్స్ చేయించారు

టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. ‘అర్జున్ రెడ్డి’ హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన ‘మధురం’ షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు ‘కుందనపు బొమ్మ’ అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది ‘కేటుగాడు’ చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన ‘కలర్ ఫోటో’ సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా ‘సంతాన ప్రాప్తిరస్తు’ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. “నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. ‘ఇది ట్రెండ్%ౌ% ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది’ అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా”.అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది” అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు’ అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ఆహా ఓటీటి లో K-Ramp మూవీ

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 15 :** ఈ దీపావళి కానుకగా మన తెలుగు సినిమా నుంచి వచ్చిన సూపర్ హిట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం ,హీరోగా యుక్తి తరేజ హీరోయిన్ గా , దర్శకుడు జేన్స్ నాని ఎక్కించిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ కిరణ్ అబ్బవరం కెరిర్లో మరో మంచి హిట్గా నిలిచి లాభాలు అందించిన సినిమా K- Ramp. ఇక ఈ సినిమా ఫైనల్ గా ఓటీటీ లో వచ్చేసింది. ఈ సినిమా ఓటిటి హక్కులు మన తెలుగు స్ట్రీమింగ్ ఆప్ ఆహా వారు సొంతం చేసుకోగా నవంబర్ 15 నుంచి స్ట్రీమింగ్ వచ్చేసింది. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. రాజేష్ దండ శివ బొమ్మక్ లు నిర్మాణం వహించారు. నరేష్, సాయికుమార్ లాంటి సీనియర్ నటులు ఈ సినిమాలో కీలకపాత్రలో నటించారు.



## ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

**- మంత్రులతో మంత్రి నారా లోకేష్**



**అమరావతి, నవంబర్14( వెలుతురు):**
టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. “మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు.“ అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. వారి విషయాన్ని తాను చూసుకుంటానన్నారు. అంతేకాదు.. ఏయే విషయాల్లో ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు? ఎక్కడ దారి తప్పుతున్నారన్న విషయాన్ని స్పష్టంగా పాయింట్ల వారీగా చెప్పాలని సూచించారు. వాటికి సంబంధించి ఆధారాలను కూడా మంత్రులు ప్రొవైడ్ చేయాలని తెలిపారు. అంతేకాదు.. మంత్రులు పర్యవేక్షిస్తున్న తీరును కూడా తనకు వివరించాలని సూచించారు. “మీరు ఏర్పాటు చేసే సమావేశానికి సంబంధించిన అజెండా.. ఎవరెవరిని ఆహ్వానించారు? ఎవరు రావడం లేదు. ఎందుకు రాలేదు.. వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి.“ అని తేల్చి చెప్పారు. దీంతో మంత్రులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ఇప్పటి వరకు సూత్రం లేని గాలిపటంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ ఫార్ములా ఉప యోగ పడుతుందని భావిస్తున్నారు. మరి ఎమ్మెల్యేలు ఇకనైనా దారిలోకి వస్తారో లేదో చూడాలి.

## పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ



**విశాఖపట్టణం,నవంబర్14( వెలుతురు):**
విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది. ఉదయం 10 గంటలకు నోవోటెల్ హోటల్‌లో ఇండియా–యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. “పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా–యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్” అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం ‘వైజాగ్ ఎకనమిక్ రీజియన్’ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది. సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

## మన చిన్న కమ్మ ఎక్కడ?

**- విశాఖ సదస్సులో కనిపించడంలేదు**

**- వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా**

**అమరావతి, నవంబర్15( వెలుతురు):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. “విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు. “బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!” అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# కిలిమంజారో పర్వతాని అధిరోహించిన సామాన్య యువతి...




Mountain Climbing Certificate
This is to certify that
KUSUMA KATLAPODI
(Age 19)
has successfully climbed
Mount Kilimanjaro
TANZANIA
(The Highest Free Standing Mountain In The World)
to
Uhuru peak 5895m amsl
on
12-November-2025 05:10 AM
CONSERVATION COMMISSIONER
TANZANIA NATIONAL PARKS
Kilimanjaro National Park
scan to verify

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 15:**
19 సంవత్సరాల యువతి 5895 మీటర్‌ల ఎత్తయిన కిలిమంజారో పర్వతాని అదిరోహించి అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలోని అనంతపూర్, శివనమల నియోజకవర్గం, దుగ్గుమర్రి గ్రామానికి చెందిన పెద్దన్న, నారాయణమ్మల కూతురు కుసుమ డిగ్రీ చదువుతుంది. కిలిమంజారో పర్వతాని అధిరోహించి ఈ ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న అమెకు కుటుంబ సభ్యులు, బంధువులు గుణంగా స్వాగతం పలికారు. అయితే అమె యూట్యూబ్ కిలిమంజారో పర్వతాలను ఎక్కడం చూసి తాను కూడా ఎక్కాలనుకుంది. అయితే తాను పేద కుటుంబంలో పుట్టానని తనతో కాదని అనుకోకుండా పట్టుదలతో ఈ నెల 8వ తేదీన బయలుదేరి వెళ్లింది. పర్వతాన్ని ఎక్కేటప్పుడు అనేక సమస్యలు వచ్చాయని తెలిపింది. వాతావరణం చల్లగా ఉండడం, ఊపిరి సరిగ్గా అడకపోవడం వంటి ఎన్ని సమస్యలు వచ్చిన తట్టుకుని అధిరోహించానని అన్నారు. ప్రభుత్వం సహకరిస్తే ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. తనకు కుటుంబ సభ్యుల సహకారంతో పాటు బంధువుల సహకారం కూడా ఉందన్నారు.

## కుసుమ కిలిమంజారో అందిరోహించిన యువతి













# జైష్-ఇ ఉగ్రకుట్రను భగ్నం చేసిన తెలుగు ఐపీఎస్

**శ్రీనగర్, నవంబర్14( వెలుతురు):**
ఒక చిన్న పోస్టర్ మీద రాసిన హెచ్చరిక ఒక పెద్ద ఉగ్రవాద కుట్రని బహిర్గతం చేసింది. జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగంలో సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా పనిచేస్తున్న తెలుగు ఐపీఎస్ అధికారి డా. జీవీ సందీప్ చక్రవర్తి నాయకత్వంలో జైష్–ఇ–మహమ్మద్ ఉగ్రవాద మాడ్యూల్‌ను ధ్వంసం చేసిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌కు చెందిన ఈ తెలుగు ఐపీఎస్ అధికారి తొలుత వైద్యుడు. ఆ తర్వాత పోలీసు అధికారిగా మారిన ధీరుడు. ఆయన అప్రమత్తత, వేగంగా స్పందించే గుణం భారీ ఉగ్ర కుట్రను బయటపెట్టింది. వైట్ కోట్ (వైద్యులు) టెర్రర్‌గా వ్యవహరిస్తున్న జైష్ మాడ్యూల్ ఉగ్రవాదాన్ని వెలుగులోకి తేవడంలో డా. సందీప్ చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 19న శ్రీనగర్‌లోని నౌగామ్–బున్పోరా ప్రాంతంలో జైష్–ఎ–మహమ్మద్ పేరిట పోస్టర్లు వెలిసాయి. ఈ పోస్టర్లలో భద్రతా దళాలను హెచ్చరిస్తూ.. “తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది” అని రాసి ఉంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసినప్పటి నుంచి అలాంటి పోస్టర్లు చాలా అరుదుగా మాత్రమే కనిపించేవి. ఈ నేపథ్యంలో ఎస్పీ చక్రవర్తి దీన్ని తేలిగ్గా తీసుకోలేదు. ‘కమాండర్ హంజాలా భాయ్’ అనే జైష్ ఉగ్రవాది సంతకంతో ఉన్న ఈ పోస్టర్లు ఒక పెద్ద కుట్రకి సూచనగా భావించారు. వెనువెంటనే, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, ఆర్మ్స్ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు ఓవర్‌గ్రౌండ్ వర్కర్లను (ఓజీడబ్ల్యూలు) అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్‌ను ప్రశ్నించగా.. మల్టీ–స్టేట్ (జైష్) నెట్‌వర్క్‌ను బహిర్గతమైంది. ఇది జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో వ్యాపించి ఉంది. తదుపరి దశలో పుల్వామా డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనై (ఫరీదాబాద్ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్నవాడు), క్వాజిగుండ్‌కు చెందిన డాక్టర్ ఆదీల్ అహ్మద్ రతర్, లఖ్‌నౌకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్‌లను అరెస్ట్ చేశారు. మౌల్వీ ఇర్ఫాన్ ఇంటిపై జరిపిన దాడిలో టెలిగ్రాం ఛానల్ ద్వారా పాకిస్తాన్‌లోని జైష్ ఉగ్రవాది ఉమర్ బిన్ ఖత్తాబ్‌తో సంబంధాలను గుర్తించారు. మొత్తం 9 మంది అరెస్టులతో పాటు, 2,900 కేజీలకు పైగా పేలుడు పదార్థాలు, బాంబ్ తయారీ సామగ్రి, రెండు ఏకే సిరీస్ రైఫిల్స్ పట్టుకున్నారు. ఇది రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన బ్లాస్ట్‌కు, దీని వెనుక ఉన్న సీరియల్ బ్లాస్ట్ ప్లాన్‌కు కీలక ఆధారంగా మారింది. ఈ కుట్ర రెండు సంవత్సరాల నుంచి రూపొందిందని, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఢిల్లీలో బహుళ బ్లాస్ట్‌లు జరపాలని జైష్ ప్లాన్ చేసిందని పోలీసులు తెలిపారు. పుల్వామా డాక్టర్ ఉమర్ మొహమ్మద్ రెడ్ ఫోర్ట్ బ్లాస్ట్‌లో ఉపయోగించిన కారును నడిపినట్టు సీసీటీవీ ద్వారా గుర్తించారు. మృతదేహానికి తల్లిదండ్రులతో నిర్వహించిన టెస్టు కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో జన్మించిన డా. జీవీ సందీప్ చక్రవర్తి తండ్రి డా. జీవీ రామగోపాల్ రావు (ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్‌ఎంఓ), తల్లి పీసీ రంగమ్మ (ఆరోగ్య శాఖ అధికారి)లు పబ్లిక్ సర్వీస్‌లో ఉన్నారు. 2010లో కర్నూల్ మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి, ఒక సంవత్సరం ప్రాక్టీస్ చేసిన తర్వాత 2014లో ఐపీఎస్‌లో చేరాడు.

జమ్ము–కాశ్మీర్‌లో పూంచ్‌లో ఏఎస్పీ, కూప్వారాలో ఎస్పీ, కుల్గామ్, అనంతనాగ్, శ్రీనగర్‌లో ఎస్పీలుగా పనిచేశాడు. ఆపరేషన్ మహాదేవ్‌లో పహల్గామ్ దాడి చేసిన ముగ్గురు ఉగ్రవాదులను ఎదుర్కొని హతమార్చిన జమ్ము–కాశ్మీర్ పోలీసు టీమ్‌కు నాయకత్వం వహించారు. ఆరు ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్స్ (గాలెంట్రీ కోసం), నాలుగు జెకె పోలీస్ మెడల్స్ (మెరిటోరియస్ సర్వీస్ కోసం) పొందాడు. 2025 ఆగస్టు 14న ఆరో గాలెంట్రీ మెడల్ అందుకున్నాడు. J&K పోలీసులలో ‘ఆపరేషన్స్ స్పెషలిస్ట్’గా పిలుస్తారు. అతని వ్యూహాత్మక మేధస్సు, వెనువెంటనే స్పందించే తత్వం ఈ ఆపరేషన్‌లో కీలకం.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com